జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 61 | హైదరాబాద్, డిసెంబర్ 20 ఆదివారం 2020 | 8 పేజీలు | వెల : 5.00


### ఉగ్రవాదులతో కలిసి..

## పాక్ పరోక్ష యుద్ధం చేస్తోంది

### రాజ్‌నాథ్ సింగ్



హైదరాబాద్,డిసెంబర్ 19, ప్రజాపాలన : నగరంలోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఇవాళ పాసింగ్ ఔట్ పరేడ్ జరిగింది. ఆ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఆ తర్వాత ఆయన వైమానిక దళ యోధులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వంత దేశానికి సెంట్రీలుగా పనిచేయడం అదృష్టమని, మీరంతా మీ విధులకు న్యాయం చేస్తారని భావిస్తున్నట్లు మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు. వెస్టర్న్ సెక్టార్‌లోని సరిహద్దులో పాకిస్థాన్ కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని, నాలుగు యుద్ధాలు ఓడిన తర్వాత కూడా దాయాది దేశం ఉగ్రవాదులతో కలిసి పరోక్ష యుద్ధాన్ని చేస్తున్నట్లు రాజ్‌నాథ్ చెప్పారు. అయితే నిరంతరం అప్రమత్తంగా ఉంటూ.. ఉగ్రవాదుల చొరబాట్లను ఆపుతున్న భద్రతా దళాలను గౌరవిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భారత వైమానిక దళానికి వైభవోపేతమైన చరిత్ర ఉన్నదని, అనేక సందర్భాల్లో ఎయిర్‌ఫోర్స్ తన విరోచిత సత్తాను చాటిందని, 1971లో జరిగిన లాంగేవాలా యుద్ధం నుంచి ఇటీవల జరిగిన బాలాకోట్ దాడుల వరకు వైమానిక దళం అనన్యమైన ధైర్యసాహసాలను ప్రదర్శించినట్లు మంత్రి తెలిపారు. మన దేశ చరిత్రలోఆ సంఘటనలన్నీ సువర్ణాధ్యాయంగా లిఖించబడుతాయని ఆయన అన్నారు.

### నూతన సంవత్సరంలో..

## ఉచిత తాగునీరు:కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్ 19, ప్రజాపాలన : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల వేళ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నగరంలోని ప్రతి ఇంటికీ నూతన సంవత్సరం తొలివారంలో ఉచిత తాగునీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఉచిత తాగునీరు పంపిణీపై మంత్రి కేటీఆర్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, జలమండలి ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర తొలివారంలో హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి కార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జలమండలి ద్వారా 20 వేల లీటర్ల వరకు తాగునీరు ఉచితంగా ఇస్తామని స్పష్టం చేశారు. సీఎం నగర ప్రజలకు ఇచ్చిన మాట మేరకు డిసెంబర్ నెల తాగునీటి వినియోగం 20 వేల లీటర్ల వరకు ఉచితం. ఈ మేరకు జనవరి నెలలో వినియోగదారులకు వచ్చే డిసెంబర్ నెల బిల్లులో 20 వేల లీటర్ల వరకు ఛార్జ్ చేయొద్దని అధికారులను కేటీఆర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఒకట్రెండు రోజుల్లో విధివిధానాలను మిగతా 3లో..

## బీజేపీ సునామీ ప్రారంభమైంది:అమిత్‌షా



కోల్‌కతా,డిసెంబర్ 19, ప్రజాపాలన : బెంగాల్‌లో బీజేపీ సునామీ ప్రారంభమైందని, ఆ సునామీలో సీఎం మమతా బెనర్జీ కొట్టుకుపోవడం ఖాయమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఎన్నికలు దగ్గరపడ్డ నాటికి తృణమూల్ కాంగ్రెస్‌లో ఒక్క మమతా బెనర్జీ మాత్రమే మిగులుతారని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం మమతా బెనర్జీ చేస్తోన్న అధికార దుర్వినియోగం, బంధుప్రీతి, మిగతా 2లో..



## కేసీఆర్ జైలుకెళ్లడం ఖాయం:బండి

కరీంనగర్,డిసెంబర్ 19, ప్రజాపాలన : తెలంగాణ రాజకీయాల్లో వలసల పర్వం జోరందుకుంది. దుబ్బాక ఉప ఎన్నిక గెలుపుతో పాటు జీహెచ్ఎంసీ ఇచ్చిన ఫలితాల జోష్‌తో బీజేపీ వలసలపై దృష్టి పెట్టింది. ఇతర పార్టీల్లోని అసంతృప్తి నేతలనే టార్గెట్‌గా బీజేపీ రాజకీయం మొదలైంది. ఈ నేపథ్యంలోనే టీఆర్ఎస్‌లోని కీలక నేతను బీజేపీలోకి ఆహ్వానిస్తున్నారు. బీజేపీ నేత బండి సంజయ్ సమక్షంలో టీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ రమేష్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ పొర్లు దండాలు పెట్టినా సీఎం కేసీఆర్ జైలుకెళ్లడం మిగతా 2లో..

## పాత పద్ధతిలోనే ఆస్తుల రిజిస్ట్రేషన్:కేసీఆర్



హైదరాబాద్,డిసెంబర్ 19, ప్రజాపాలన : తెలంగాణలో వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భాగంగా నూతనంగా చేపట్టిన స్లాట్ బుకింగ్ ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ నెల 21వ తేదీ నుంచి పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు జరపనున్నట్లు వెల్లడించింది. అయితే కార్డ్ (సీఏఆర్‌డీ) మిగతా 2లో..

## నేను రెడీ:రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,డిసెంబర్ 19, ప్రజాపాలన : కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆ పార్టీ శ్రేణులకు సంతోషం కలిగించే మాట చెప్పారు. తాను పార్టీ చెప్పినట్లుగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పార్టీ సీనియర్లతో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ ఈ విషయం చెప్పినట్లు ఆ పార్టీ నేత పవన్ బన్సల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని కోరుతూ లేఖ రాసిన సీనియర్ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు చెప్పారు. సోనియా గాంధీ నివాసం 10, జన్‌పథ్‌లో శనివారం జరిగిన సమావేశంలో సోనియా గాంధీతోపాటు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, 'అసమ్మతివాద' సీనియర్ నేతలు పాల్గొన్నారు. నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ బన్సల్ మాట్లాడుతూ, పార్టీ చెప్పినట్లుగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. మిగతా 2లో..

## చైనాకు అమెరికా భారీ షాక్

### చైనా కంపెనీలను బ్లాక్‌లిస్ట్ చేసిన అమెరికా



వాషింగ్టన్,డిసెంబర్ 19, ప్రజాపాలన : కరోనా వైరస్ వ్యాప్తి మొదలుకొని చైనాపై అమెరికా ఆగ్రహం పెంచుకున్నది. గతంలో భారత్ మాదిరిగా పలు యాప్‌లపై నిషేధం విధించిన అమెరికా.. ప్రస్తుతం మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలతో మరో 70 చైనా కంపెనీలపై నిషేధం విధించింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తన చివరి రోజుల్లో చైనాతో ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలు తీసుకున్నారు. దేశంలోని అగ్రశ్రేణి చిప్‌మేకర్ ఎస్ఎంఐసీ, చైనా డ్రోన్ తయారీ సంస్థ ఎస్‌జెడ్ డీజేఐ టెక్నాలజీ కో లిమిటెడ్‌తో పాటు పెద్ద సంఖ్యలో చైనా కంపెనీలను అమెరికా బ్లాక్ లిస్ట్ చేసింది. వాణిజ్యం, ఇతర అనేక ఆర్థిక సమస్యలపై వాషింగ్టన్-బీజింగ్ మధ్య జరిగిన సుదీర్ఘ యుద్ధంలో ట్రంప్ తన ఇమేజ్‌ను మరింత పెంచుకోవడానికి చేసిన ప్రయత్నంగా ఈ చర్యను చూస్తున్నారు. సైనిక ప్రయోజనాల కోసం చైనా పౌర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నందున.. ఎస్ఎంఐసీపై చర్యలు తీసుకున్నామని, దాని నుంచి ఉత్పన్నమయ్యే ఆందోళనను విస్మరించలేమని యుఎస్ వాణిజ్య విభాగం తెలిపింది. మానవ హక్కులను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏజీసీయూ సైంటెక్‌తో పాటు ప్రపంచంలోని అతిపెద్ద డ్రోన్ సంస్థ డీజేఐ, కుయాంగ్-చి గ్రూప్‌ను బ్లాక్ లిస్టులో పెడుతున్నామని అమెరికా వాణిజ్య విభాగం తెలిపింది. అయితే కొంతమంది అమెరికా శాసనసభ్యులు, పరిశ్రమ అధికారులు, ఎస్ఎంఐసీకి వ్యతిరేకంగా ఎత్తుగడ ప్రభావం గురించి ప్రశ్నలు సంధించారు. సాధారణంగా, లిస్టెడ్ కంపెనీలు వాణిజ్య విభాగం నుంచి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని అధికారులు చెప్తున్నారు. తమ కంపెనీలపై బ్లాక్ లిస్టింగ్ చర్యను చైనా అధికారులు బహిరంగంగా వ్యతిరేకించారు. మిగతా 2లో..


అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

# జిల్లా బిజెపి కమిటీ నియామకం

## జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( ప్రజాపాలన ) : వికారాబాద్ జిల్లా బిజెపి నూతన కమిటీని నియమించామని జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో పటిష్ఠ పరచుటకు కార్యకర్తలకు పదవీ బాధ్యతలను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో అట్టడుగు స్థానం నుండి బిజెపి ప్రభుత్వం చేపట్టిన చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృత పరచాల్సిన ఆవశ్యకత ఇందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలన దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో గర్వించే స్థాయికి తీసుకెళ్ళున్నారని పేర్కొన్నారు. దేశాభివృద్ధి గురించి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని కొనియాడారు. వికారాబాద్ జిల్లాలో గడపగడపకు బిజెపి జెండాను చేర్చుటకు కార్యకర్తలకు బాధ్యతలు తప్పని సరి అని అన్నారు. అందులో భాగంగా జిల్లా నూతన కమిటీని నియమించడం జకార్యదర్శులుగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా జి విజయభాస్కర్ రెడ్డి, పి సుచరితా రెడ్డి, బాలి శివకుమార్, కె హనుమంతు, బి రాంచందర్, ఎం మల్లేష్. ప్రధాన కార్యదర్శులుగా యు రమేష్ కుమార్, జి పాండుగౌడ్, ఇ వెంకటయ్య. కార్యదర్శులుగా పి శ్రీకాంత్ రెడ్డి, బంటారం భద్రేశ్వర్, నరేందర్ గౌడ్, జి కేశవులు, హరి కృష్ణ యాదవ్, బి బందయ్య నాయుడు. కార్యాలయం కార్యదర్శిగా ప్యాట శంకర్. యువమోర్చా అధ్యక్షుడిగా బి.విజయ్ రాజ్.మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సాహు శ్రీలత. కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా పి మహిపాల్ రెడ్డి. ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా కృష్ణ ముదిరాజ్. ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా రవీందర్ నాయక్. ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పి నవీన్ కుమార్. మైనారిటీ మోర్చా అధ్యక్షుడిగా మహమ్మద్ అయుబ్



లను నియమించడం జరిగిందన్నారు.

## చైనాకు అమెరికా భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

చైనా కంపెనీలపై అమెరికాఏకపక్ష అణచివేతను ఆపాలని ఆసియా సొసైటీని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో చైనా రాష్ట్ర కౌన్సిలర్ వాంగ్ యి పిలుపునిచ్చారు. ఇదే నిజమైతే, బ్లాక్ లిస్టింగ్ చైనా కంపెనీలపై అమెరికా అణచివేతకు నిదర్శనమని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. తమ హక్కుల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. విదేశీ సంస్థలపై అనవసర వేధింపులకు పాల్పడటం, అన్యాయంగా వ్యవహరించడాన్ని ఆపాలని అమెరికాకు విజ్ఞప్తి చేస్తున్నామని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ మీడియా సమావేశంలో చెప్పారు.

**విడుదల చేసిన 70 కంపెనీల జాబితా**

60 చైనా కంపెనీలతో పాటు 70 కంపెనీలు, అనుబంధ సంస్థల జాబితాను అమెరికా వాణిజ్య విభాగం విడుదల చేసింది. దక్షిణ చైనా సముద్రంలో మానవ హక్కుల ఉల్లంఘన, కృత్రిమ ద్వీపాలను సైనికీకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న చైనా కంపెనీలను వాణిజ్య విభాగం బ్లాక్ లిస్ట్ చేసిందని ఏజెన్సీ తెలిపింది. అమెరికా వాణిజ్య రహస్యాన్ని దొంగిలించి చైనా సైనిక స్థావరాన్ని స్థాపించడంలో సహాయపడిన సంస్థలు వీటిలో ఉన్నాయని పేర్కొన్నది. కాగా, హువావే టెక్నాలజీ, జెడ్‌టీఈ కార్ప్, హిక్‌విజన్ తదితర 150 సంబంధిత కంపెనీలను ఇప్పటికే అమెరికా నిషేధించింది. ఈ సంస్థలలో కొన్నింటిలో చైనాలోని ఉయ్ఘర్ ముస్లింల మానవ హక్కులను ఉల్లంఘించాయని ఆరోపణలు ఉన్నాయి.

**క్షీణిస్తున్న ఇరు దేశాల సంబంధాలు**

కరోనా వైరస్ మహమ్మారి వ్యాప్తి, దక్షిణ చైనా సముద్రంలో సైనిక స్థావరాలను నిర్మించడం, హాంకాంగ్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రపంచంలోని అగ్ర రెండు ఆర్థిక వ్యవస్థలు వివాదాస్పదంగా ఉన్నందున వాషింగ్టన్–బీజింగ్ మధ్య సంబంధాలు గత సంవత్సరంలో గణనీయంగా క్షీణించాయి.

## నేను రెడీ:రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

"మీరంతా కోరుకున్నట్లుగా పార్టీ కోసం పని చేయడం నాకు ఇష్టమే" అని రాహుల్ చెప్పినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు ఎవరూ రాహుల్ గాంధీని విమర్శించలేదన్నారు. ఈ ఏడాది ఆగస్టులో 23 మంది కాంగ్రెస్ నేతలు ఆ పార్టీ అధిష్ఠానానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. సమష్టి నిర్ణయాలు తీసుకోగలిగిన, చురుకైన నాయకత్వం పార్టీకి అవసరమని పేర్కొన్నారు. పార్టీని ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ నేతలు శనివారం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. రానున్నరోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి తగిన మార్గాల గురించి చర్చించేందుకు మేధోమథనాన్ని నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. పార్టీ అధ్యక్ష పదవితో సహా, సంస్థాగత ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతోందని పవన్ చెప్పారు. దీని కోసం సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ కృషి చేస్తోందన్నారు. మనమంతా పెద్ద కుటుంబమని సోనియా గాంధీ అన్నారన్నారు. రాహుల్ గాంధీ కూడా ఇదేవిధంగా మాట్లాడారని చెప్పారు. అసమ్మతివాదులతో సహా పార్టీ నేతలెవరికీ రాహుల్ గాంధీ నాయకత్వం పట్ల అభ్యంతరాలు లేవని స్పష్టం చేశారు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడంతో రాహుల్ గాంధీ ఆ పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగారు. దీంతో పార్టీ సారథ్య బాధ్యతలను సోనియా గాంధీ మళ్లీ చేపట్టారు.

## పాత పద్ధతిలోనే ఆస్తుల రిజిస్ట్రేషన్:కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

విధానంలో వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్న వారికి యథాతథంగా రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆధార్, కులం, కుటుంబసభ్యుల వివరాలు, సామాజిక హోదా తదితరాలను తొలగిస్తూ మాన్యువల్‌ను సవరించేదాకా వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్ బుకింగ్, ప్రాపర్టీ ట్యాక్స్ ఇండెక్స్ నంబరు (పీటీఐఎన్) నమోదును ఆపాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నెల 11న స్లాట్ బుకింగ్ ప్రారంభంకాగా 14 నుంచి రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాతపద్ధతిలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరగాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. కొన్నాళ్ల పాటు పాత విధానంలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.

## కేసీఆర్ జైలుకెళ్లడంఖాయం:బండి

(మొదటి పేజీ తరువాయి)

ఖాయమని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌లో తనిఖీలు చేస్తే నిధులు బయటపడతాయన్నారు. నిధుల్ని కాపాడుకోవడానికే కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉంటున్నారని, ఫామ్‌హౌస్‌లో డీజీపీ మహేందర్‌రెడ్డి సోదాలు చేయాలని కోరారు. నిధులు దొరికితే ప్రజలకు పంచుతామన్నారు. నిరుద్యోగులకు రూ.72 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ప్రోద్బలంతోనే ఆదిలాబాద్‌లో ఎంఐఎం నేత కాల్పులు జరిగాయని, తాము తల్చుకుంటే టీఆర్ఎస్‌ను అడ్డుకోగలమని బండి సంజయ్ అన్నారు.

## సీఎం కేసీఆర్ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోసం..

**నిరుద్యోగ భృతిని తుంగలో తొక్కి.. ఉద్యోగాల ప్రకటనపై నిరుద్యోగులకు గాలం**

**మద్దతు ధరలేక రైతులను నట్టేట ముంచిన సీఎం**



జగిత్యాల, డిసెంబర్ 19 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాలి రాజన్న మాట్లాడుతూ వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులను మోసం చేయడానికి ఉద్యోగాల ప్రకటన పేరిట ఓట్లు దండుకోవడానికి సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని మండి పడ్డారు. శాసనసభ సాధారణ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి నిరుద్యోగ యువతను రోడ్లపై వదిలిపెట్టిన ఘనుడు కేసీఆర్ అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పాలని నిరుద్యోగులకు సలహా ఇచ్చారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని మద్దతు ధర కోసం ధర్నాలు రాస్తారోకోలు చేసిన రైతులను పట్టించుకునే పాపాన పోలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్నీ అప్పుల ఊబిలోకి తొక్కి ప్రతి ఒక్కరి నెత్తిపై వేల రూపాయలను అప్పుల మూటగట్టిన సీఎం కేసీఆర్ ను నమ్మవద్దని నిరుద్యోగులకు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు యువత కన్వీనర్ కోరుకంటి రాము పాల్గొన్నారు.

## మైలార్ దేవరంపల్లి జిపి నిధులు గోల్ మాల్

**సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన వివరాల**

**పత్రాన్ని చూపుతున్న వార్డు మెంబర్ పాండు రంగారెడ్డి, గ్రామస్థులు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( ప్రజాపాలన ) : జిల్లా పరిధిలోని వికారాబాద్ మండలానికి చెందిన మైలార్దేవరంపల్లి గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని వార్డు మెంబర్ పాండురంగారెడ్డి, గ్రామస్థులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మైలార్దేవరంపల్లి గ్రామ పంచాయతీలో భారీ ఎత్తున నిధులు గోల్ మాల్ అయ్యాయని వారు విమర్శించారు. గ్రామాభివృద్ధికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన మొత్తం నిధులు 73 లక్షలు. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి సుమారు 26లక్షలు, 14వ ఆర్థిక ప్రణాళిక నుండి 42 లక్షలు, గ్రామ పంచాయతీ పన్నుల ద్వారా వసూలైన నిధులు 5 లక్షలు. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన సమాచారం మేరకు పల్లె ప్రగతి, పారిశుధ్యం, వీధి దీపాలు మినహా వేరే ఇతర అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. జరుగని పనులకు బిల్లులు పెట్టి పనులు జరిగినట్లు రికార్డుల్లో చూపించారన్నారు. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు ఎటువంటి సమాచారం లేకుండా తీర్మాణం చేయకుండా బిల్లులు తీసుకున్నారని అన్నారు. సుమారుగా 30 లక్షల నిధులు అవినీతికి గురయ్యాయన్నారు. గతంలో పంచాయతీ నిధుల గోల్ మాల్ పై రెండు సార్లు కలెక్టరుకు, డిపిఒకు ఫిర్యాదు కూడా చేశామని అన్నారు. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. పంచాయతీ రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి అవినీతికి పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మైలార్దేవరంపల్లి గ్రామ సర్పంచ్ ఆలంపల్లి తిరుపతి రెడ్డి ప్రజాపాలన ప్రతినిధితో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు, జిపి నిధులకు సంబంధించి పూర్తి రికార్డు ఉన్నాయని అన్నారు. చేయని పనులకు చేసినట్లు బిల్లులు పెట్టాల్సిన దైర్భాగ్య స్థితి మాకు లెదని అన్నారు. గ్రామాభివృద్ధికి నిజాయతీగా, నిస్వార్థంగా అహర్నిశలు కృషి చేసే వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.

## బీజేపీ సునామీ ప్రారంభమైంది:అమిత్‌షా

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి కారణంగానే ఒక్కొక్కరు తృణమూల్ పార్టీకి రాజీనామా చేస్తున్నారని షా తీవ్రంగా ఆరోపించారు. పశ్చిమ మిడ్నాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సభలోనే తృణమూల్ కీలక నేత సుబేందు అధికారి బీజేపీలో చేరారు. ఈయనతో పాటు ఓ ఎంపీ, తొమ్మిది మంది ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు."ఇది అంతం కాదు... ఇది ప్రారంభమే... ఎన్నికల సమయం దగ్గరికి వచ్చేసరికి... పార్టీలో మీరొక్కరే ఉంటారు దీదీ...." అని అమిత్‌షా సంచనల ప్రకటన చేశారు. మూడు దశాబ్దాలు పాలించమని కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని, 10 ఏళ్లు కమ్యూనిస్టులకు, 5 ఏళ్లు తృణమూల్‌కు అధికారం ఇచ్చారని.. ఈ సారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆయన బెంగాల్ ప్రజలను అభ్యర్థించారు. ఐదేళ్లు అవకాశమిస్తే బెంగాల్‌ను ''బంగారు బెంగాల్'' గా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇతర పార్టీల నేతలను బీజేపీ నేతలు తమ పార్టీలోకి తీసుకుంటున్నారని సీఎం మమతా ఆరోపిస్తున్నారని, ఆమె కాంగ్రెస్ ను వీడి తృణమూల్ పెట్టారని అది ఫిరాయింపు కాదా? అని షా సూటిగా ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల ఫలితాల్లో 200 సీట్లు సాధించి, బెంగాల్‌ను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం మమతకు వ్యతిరేకంగా బెంగాల్ బెంగాలే ఏకమవుతోందని, బెంగాల్ లో నెలకొన్న సమస్యలను మోదీ చూసుకుంటారని ఆయన హామీ ఇచ్చారు. బెంగాల్ పరిస్థితులను మార్చడానికే చాలా మంది బీజేపీలో చేరుతున్నారని, దీనికి మమత ఎందుకు గాబరా పడుతుందో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.అవినీతిని రాష్ట్రం నుంచి పారద్రోలుతానని మమత హామీ ఇచ్చారని, కానీ ప్రస్తుత పరిస్థితులు తద్భిన్నంగా ఉన్నాయని షా విమర్శించారు. చాలా మంది నేరస్తులను మమత కాపాడుతున్నారని షా ఆరోపించారు. వరద సహాయ నిధులను కేంద్రం కేటాయిస్తే, వాటిని కూడా తృణమూల్ గూండాలు తమ జేబుల్లో వేసుకున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

వలిగొండ ప్రజాపాలన మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు 8,82,500/- రూపాయల విలువైన చెక్కులను భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం పేదలకు వరం లాంటిదని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,దేగల పాండు యాదవ్,సురకంటి వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,మమత నరేందర్ రెడ్డి,లింగస్వామి,సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు, కల్వర్టు నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లఖన్ నాయక్



భద్రాద్రికొత్తగూడెం ప్రజాపాలన డిసెంబర్19 : అన్నపురెడ్డిపల్లి మండల పరిధి అబ్బుగూడెం గ్రామం నుండి కట్టుగూడెం గ్రామం వరకు రాకపోకలకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. బిటి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలతో అధికారుల పర్యవేక్షణలో ముమ్మరంగా పనులు సాగుతున్నాయి. రోడ్డు నిర్మాణం కు 2 కోట్ల 70 లక్షల వ్యయంలో నిర్మిస్తున్నారు. కల్వర్టు నిర్మాణ కు 15 లక్షల వ్యయంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.అబ్బుగూడెం నుండి కట్టుగూడెం గ్రామం వరకు నిర్మించిన రోడ్డు నిర్మాణంలో అక్కడ అక్కడ నీటి పారుదల కొరకు కల్వర్టు పనులు జరుగుతున్నాయి నాణ్యత ప్రమాణాలతో అధికారుల పర్యవేక్షణ పనులు పూర్తిగా నిర్మిస్తున్నారు. అంతేకాకుండా రోడ్డు నిర్మాణంలో గ్రావెల్ ను ,తారు విషయంలో కూడా ఎటువంటి అవకతవకలు జరగకుండా అధికారులు గ్రామస్తులు పర్యవేక్షణ లో సహకారం తో పనులు కొనసాగుతున్నాయి. కల్వర్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పటిష్టపరిచేందుకు కొనసాగిస్తున్నట్లు సమయానికి రోడ్డు నిర్మాణ పనులు సకాలంలో పూర్తిగా అధికారుల పర్యవేక్షణలో ప్రతిరోజు పర్యవేక్షిస్తూ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇరు గ్రామాల గ్రామస్తులు రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి అవుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( ప్రజాపాలన ) : ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన 4,30,500 రూపాయల విలువ గల 7 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తంగా ఉపయోగపడుతుందన్నారు. అలాగే సీఎంఆర్ఎఫ్ ద్వారా సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు ఒక అన్నలాగా వైద్య ఖర్చులను అందిస్తున్నారని చెప్పారు. సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకై ఖరీదైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ధారూర్ మండల పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్టమస్ శుభాకంక్షాలు మరియు దుస్తుల పంపిణి

**సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ జి.రవి**




ధర్మపురి, డిసెంబర్ 19 (ప్రజాపాలన): క్రిస్మస్ పర్వదిన వేడుకలను పురస్కరించుకొని ధర్మపురి నియోజకవర్గ క్రిస్టియన్ సోదర, సోదరిమను లందరికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపురి ఎంపిడిఓ కార్యాలయంలో 2500 మందికి క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో మునిసిపాలిటీ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, ఎంపిపి చిట్టి బాబు, ధర్మపురి జెపిటిసి బత్తిని అరుణ, ఎఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, బుగ్గారం జెడ్పిటిసి బాదినేని రాజేందర్, జిల్లా కలెక్టర్ జి.రవి, డి.ఎం.డబ్ల్యూఓ వరదరాజన్, క్రిస్టియన్ పెద్దలు, తదితరులు పాల్గన్నారు.

## క్రిస్మస్ వేడుకలు

మధిర, డిసెంబర్ 19 (ప్రజాపాలన): మధిర మున్సిపాలిటీ పరిధిలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ సిబ్బందికి లిజిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతులమీదుగా దుస్తుల పంపిణీ ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్, కమిషనర్ రమాదేవి వార్డు కౌన్సిలర్ పాల్గొన్నారు.



# బీజేపీలో సాగర్ పోరు

నల్గొండ, డిసెంబర్ 19, :ఉపఎన్నికకు ఇంకా షెడ్యూల్ ప్రకటించకుండానే నాగార్జునసాగర్ బీజేపీలో వర్గపోరు రాజుకుంది. ప్రచార రథాలు సిద్ధం చేసుకుని కవ్వించుకుంటున్నారు నాయకులు. కిందటి ఎన్నికల్లో కనీసం ఓట్లు సంపాదించలేని చోట.. ఇప్పుడు ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటూ వేడి రగిలిస్తున్నారు కమలం పార్టీ నాయకులు. దుబ్బాక ఉపఎన్నికలో విజయం సాధించి దూకుడు మీద ఉన్న బీజేపీ.. నాగార్జునసాగర్‌లోను దానిని రిపీట్ చేయాలని వ్యూహాలు రచిస్తోంది. సాగర్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని బరిలో దించి జెండా ఎగురవేయాలని చూస్తోంది. జానారెడ్డి కాంగ్రెస్ నుంచే పోటీ చేస్తానని చెప్పడం.. గట్టి అభ్యర్థి కోసం టీఆర్ఎస్ అన్వేషణ చూసిన బీజేపీ నాయకులు.. ఆ రెండు పార్టీలకు ధీటుగా వ్యూహ రచనపై ఫోకస్ పెట్టారు. నియోజకవర్గంలో అంతర్గతంగా సర్వే చేయిస్తూ.. 45వేల ఓట్లు ఉన్న యాదవ సామాజికవర్గానికి సీటు ఇస్తే ఎలా ఉంటుందని ఆరా తీస్తున్నారట. ఇదే సమయంలో బీజేపీ నుంచి పోటీ చేసేందుకు పార్టీలో రేస్ మొదలైంది. మొన్నటి వరకు పార్టీ ఎవరికి సీటు ఇస్తే వారే పోటీ చేసేవారు. అభ్యర్థి దొరకడమే మహా ప్రసాదంగా భావించేవారు. కానీ? దుబ్బాక, గ్రేటర్ ఫలితాల తర్వాత సీన్ మారిపోయిందట. 2018 ఎన్నికల్లో ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన నివేదిత రెడ్డికి 2వేల 675 ఓట్లే వచ్చాయి. డిపాజిట్ దక్కలేదు. అయితే ఇప్పుడు లెక్క మరోలా ఉంటుందని చెబుతున్నారు కమలనాథులు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి దాదాపు 27వేల ఓట్లు సాధించిన కడారి అంజయ్య యాదవ్ ప్రస్తుతం బీజేపీలోనే ఉన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం అంజయ్య యాదవ్, నివేదిత రెడ్డిలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వీరిద్దరు కాకుండా ఇంకా ఎవరైనా బలమైన నేత ఉన్నారేమోనని అన్వేషిస్తోంది బీజేపీ. పార్టీ వైఖరి ఇలా ఉంటే.. టికెట్ ఆశిస్తోన్న నాయకులు మాత్రం వర్గపోరుకు తెరతీశారట. నివేదితారెడ్డి భర్త శ్రీధర్‌రెడ్డి ప్రస్తుతం జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారు. నివేదిత నాగార్జునసాగర్ బీజేపీ ఇంఛార్జ్. దీంతో తానే అభ్యర్థినంటూ ప్రచారం మొదలుపెట్టేశారామె. ఊరూరా ప్రచార రథాలను తిప్పేస్తున్నారు. ఇదంతా చూసిన అంజయ్య తానెక్కడ వెనకబడతానోనని ఆయన కూడా హడావిడి మొదలుపెట్టారు. అనుచరులతో ఊరూరా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయిస్తున్నారు. విందు పార్టీలు నిర్వహిస్తున్నారు. ఆయన కూడా ప్రత్యేక ప్రచార రథాన్ని సిద్ధం చేసుకుని గ్రామాల్లో పర్యటనలకు సిద్ధమవుతున్నారట. నల్లగొండ జిల్లా బీజేపీలో ఇప్పటికే రెండు వర్గాలు ఉన్నాయి. ఆ ప్రభావం నాగార్జున సాగర్‌లోనూ కనిపిస్తోందన్నది పార్టీ నేతల టాక్. దుబ్బాకలో విజయం సాధిస్తే.. పార్టీ నాయకులు కలిసి సంబరాలు చేసుకోలేదు. ఏ వర్గానికి ఆ వర్గమే విజయోత్సవాలు నిర్వహించాయి. నివేదితకు టికెట్ ఇవ్వొద్దన్ని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి హైదరాబాద్ నేతలకు చెబుతున్నారట. ఆయన ఓపెన్‌గానే కడారి అంజయ్యను సపోర్ట్ చేస్తున్నారట. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు.. బీజేపీ నేతల హడావిడి చూసిన వారు ఆశ్చర్యపోతున్నారట. మరి.. ఈ వర్గ పోరుకు పార్టీ పెద్దలు ఎలా బ్రేక్ వేస్తారో చూడాలి.

# ప్రభుత్వంలో పార్టీలు మార్పులు తప్పవా..?

హైదరాబాద్, డిసెంబర్ 19, :తెలంగాణ సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు ముందు తర్వాత జరుగుతున్న పరిణామాలపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అసలు అధికార పార్టీలో ఏం జరుగుతుందా అని ఆరా తీస్తున్నారు సొంత పార్టీ నేతలు. హస్తిన వెళ్లడానికి ముందు మంత్రి హరీష్‌రావుపై పొగడ్తలు.. ఢిల్లీలో మోడీ, షాలతో సమావేశాలు? అక్కడి నుంచి వచ్చాక ఫామ్‌హౌస్‌తో మంత్రి కేటీఆర్‌తో సుదీర్ఘ సమాలోచనలు దేనికి సంకేతం అని చెవులు కొరుక్కుంటున్నారట. దుబ్బాక, జీహెచ్‌ఎంసీఎన్నికల తర్వాత గులాబీ బాస్ ఆలోచన మారిందా అన్నదాని పై పొలిటికల్ సర్కిల్స్ లో ఆసక్తికర చర్చ నడుస్తుంది. దుబ్బాక, గ్రేటర్ ఎన్నికల తర్వాత ప్రభుత్వంలోనూ.. పార్టీలోనూ మార్పులు ఉంటాయని గులాబీ వర్గాలు భావిస్తున్నాయి. ఆ దిశగానే ఈ పరిణామాలు ఉన్నాయని చెబుతున్నారు నాయకులు. తెలంగాణలో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేటీఆర్‌ను టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు కేసీఆర్. పార్టీలో కేటీఆర్ ప్రాధాన్యం.. బాధ్యతలు పెంచుతూ వెళ్లారు. ఆపై కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతున్నారనే ప్రచారం పీక్‌కు వెళ్లింది. టీఆర్ఎస్ నాయకులు ఎవరి నోట విన్నా.. కేటీఆర్ సీఎం అవుతారని చెప్పుకొచ్చారు. సీఎం కేసీఆర్ ఈ అంశంపై ప్రకటన చేయడంతో ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడింది కానీ.. అంతర్గతంగా చర్చ మాత్రం ఆగలేదని అంటారు గులాబీ నేతలు. టీఆర్ఎస్ రెండోసారి అధికారం చేపట్టి రెండేళ్లు అవుతోంది. దుబ్బాక, జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఆశించిన ఫలితాలు రాలేదు. ఇదే సమయంలో సిద్ధిపేటలో హరీష్‌రావుపై ప్రశంసలు.. ఫామ్‌హౌస్‌లో కేటీఆర్ తో జరిపిన చర్చలను ఉటంకిస్తున్నారు నాయకులు. రెండోసారి కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆరునెలలపాటు హరీష్‌రావు, కేటీఆర్‌లను కేబినెట్‌లోకి తీసుకోలేదు. ఏం జరుగుతుందా అని అంతా ఆరా తీశారు. చివరకు వారిద్దరినీ మంత్రులను చేయడంతో ఊహాగానాలకు తెరపడింది. ఇప్పుడు సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటన తర్వాత గతంలో కంటే బలంగా చర్చ జరుగుతుండటం పార్టీ నేతలను ఆశ్చర్య పరుస్తోంది. కేటీఆర్ సీఎం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. దుబ్బాక ఉపఎన్నిక హరీష్‌రావుకు మింగుడు పడలేదు. కానీ.. గ్రేటర్ ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతల్లో ఆయన సక్సెస్ అయ్యారు. సిద్ధిపేటలో డెవలప్‌మెంట్ వర్క్‌తో సీఎం కేసీఆర్ దగ్గర ఫుల్ మార్క్స్ కొట్టేశారు. దుబ్బాక ఫలితం తర్వాత ఓ రేంజ్‌లో హరీష్‌రావును పొగడటం పార్టీ వర్గాలను ఆశ్చర్యపరిచిందట. అంతేకాదు.. టీఆర్ఎస్‌లో హరీష్‌రావు ప్రాధాన్యాన్ని సీఎం కేసీఆర్ చెప్పకనే చెప్పారని అనుకుంటున్నారు. ఈ పరిణామాలను చూసిన వారు ప్రభుత్వంలోను.. పార్టీలోనూ మార్పులు ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. మరి.. ఆ దిశగా సీఎం కేసీఆర్ అడుగులు వేస్తారో లేదో చూడాలి.

## దళిత సేన ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్







విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రజాపాలన :అంబేద్కర్ టివి ప్రారంభమైన సందర్భంగా గాజువాక లో చాలా ఘనంగా ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం నకు సభాధ్యక్షత శ్రీ పాల్తేటి పెంటారావు, రాష్ట్ర అధ్యక్షులు దళిత సేన ముఖ్య అతిదిగా, డాక్టర్, శ్రీ కటికల శివ భాగ్యారావు, చైర్మన్, అంబేద్కర్ టి.వి, గెస్ట్ ఆఫ్ హానర్స్, శ్రీ బండారు అప్పారావు, బీసీ నాయకులు,, శ్రీ ఆడారి కిషోర్ ఉత్తరాంధ్ర లీడర్, శ్రీ ఉండవల్లి శ్రీనివాసరావు ఓబీసీ ఆర్గనైజేషన్, సన్మాన గ్రహీత, శ్రీ అల్లడి పున్నారావు డైరెక్టర్ అంబేద్కర్ టి వి, శ్రీ %చీ%. జంగాలయ్య, నేషనల్ ప్రెసిడెంట్, అంబేద్కర్ టీవీ, శ్రీమతి నక్కెళ్ల నాగమణి, రాష్ట్ర మహిళా ప్రతినిధి,, శ్రీ కె బి ఆర్ అంబేద్కర్, చైర్మన్ దళిత లిబరేషన్, అల్లు శ్రీరాములు ఆర్ నాయుడు, గొల్లమాల అప్పారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, పుచ్చ కామేశ్వరరావు, సిటీ సెక్రటరీ, కారు రమణ, పావడ కామరాజు, హాజరయ్యారు. సామజిక న్యాయ ప్రాతిపదికన మెజార్టీ ప్రజలైన బహుజనులకు రాజ్యాధికారం అందించే దిశగా కృషి చేయటం. ఫూలే అంబెద్కర్ ఆశయాల, ఆచరణ, ద్వారానే బహుజన రాజ్యాధికారం సాధించగలరని ఈ రోజు జరిగిన అంబేద్కర్ టీవీ మీట్ మరియు గ్రీట్ కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖులు అందరు పేర్కొన్నారు.



## నూతన సంవత్సరంలో.. ఉచిత తాగునీరు:కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేయాలని కేటీఆర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ నగరంలో జల మండలి ద్వారా జరుగుతున్న తాగునీటి సరఫరాపై కూడా సమీక్షించారు. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరా చాలా అలా బాగా పెరుగుతూ వస్తున్నదని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు అధికారులు తెలియజేశారు. జలమండలి నీటి సరఫరా సామర్థ్యం కూడా ఏడాదికేడాది పెంచుకుంటన్నట్లు తెలిపారు. గత ఐదారు సంవత్సరాలుగా పెద్దఎత్తున చేపట్టిన మౌలిక వసతుల కార్యక్రమాల ద్వారా ఇది సాధ్యమైందని ఈ సందర్భంగా వారు మంత్రి కేటీఆర్‌కు తెలిపారు. వచ్చే వేసవికి సైతం సరిపోయే విధంగా నీటి సరఫరా చేసేందుకు ఇప్పటి నుంచే తగిన ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## ఓఆర్ఆర్ లో అడగడుగునా నిఘా

హైద్రాబాద్, డిసెంబర్ 19, : ఔటర్ రింగ్ రోడ్ చుట్టూర ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసేందుకు హెచ్ఎండిఏ సిద్దమైంది. ఔటర్ రింగ్ రోడ్ చుట్టూర ప్రత్యేకంగా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆమె నిర్ణయించారు. వీటి ఫుటేజీలను నిరంతరం పరిశీలిస్తుండాలని, అవసరమున్నా.. లేకున్నా ఫుటేజీలను పరిశీలించడం, తనిఖీలు చేయడవ వల్ల కెమెరాలు చూస్తున్నాయనే నేర ప్రవృత్తి, ఆ తరహా ఆలోచనాపరులు అటుగా రారనేది ఆమె అభిప్రాయంగా వెల్లడించారు. ఓఆర్ఆర్‌తో పాటు సర్వీసు రోడ్డు వెంట కూడా ప్రకాశవంతమైన వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలను అమర్చాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రజలకు, ప్రయాణికులకు ప్రయోజనకరమైన టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులో ఉండేలా చూడాలని ఆమె చెప్పారు. ఓఆర్ఆర్, సర్వీసు రోడ్డు వెంట భద్రతను మరింత పెంచడంతో పాటు నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చూడాలని ఆమె పోలీసు అధికారులకు సూచించారు. వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి, వాటిని అభివృద్ధి పరచాలని, తద్వారా వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలిపేందుకు ఎలాంటి అవకాశాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఔటర్, సర్వీసు రోడ్డు మార్గాల్లో పోలీసుల పాట్రోలింగ్‌ను మరింతగా పెంచాలని, తద్వారా విజిబుల్ పోలీసింగ్ అమలు జరుగుతుండటంతో ప్రమాదాలుగానీ, నేరాలుగానీ, పలు రకాల సంఘటనలు నివారించినట్టుగా ఉంటుందని హరిచందన పేర్కొన్నారు. ఔటర్ వెంట ప్రధాన ప్రాంతాల్లో సైనేజ్‌లను ఏర్పాటు చేయడం, పలురకాల సూచికలు, వివరాలు, టోల్‌ఫ్రీ నెంబర్లను వీటిల్లో పొందుపరచాలని ఆమె చెప్పారు. నానాక్‌రాం గూడ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతుండటం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి విజయ్‌కుమార్ రెడ్డి, శంషాబాద్ డిసిపి ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం


ఆదివారం 20, డిసెంబరు 2020

# ఆకలి తీర్చని ధాన్యపు రాశులు

రైతులు ఆహారధాన్యాల దిగుబడులను అపారంగా సాధిస్తున్నారు. భారత ఆహారసంస్థ, ఇతర ప్రభుత్వ ఏజెన్సీలు వ్యవసాయదారుల నుంచి ఆహారధాన్యాలు విస్తృతంగా సేకరిస్తున్నాయి. ఆహారధాన్యాల సేకరణ, నిల్వకు అవుతున్న ఖర్చును పన్ను చెల్లింపుదారులు నిరభ్యంతరంగా భరిస్తున్నారు. అయినా మన బాలలు కడుపు నిండా తినడానికి ఆహారం లభించడం లేదు! ప్రస్తుత కేంద్రప్రభుత్వంలో ఒక్కరంటే ఒక్కరు కూడా ప్రజలను నానా ఇక్కట్లకు గురిచేస్తున్న నిరంతర సమస్యలపై మాట్లాడకపోవడం ఆశ్చర్యం కలిగించడం లేదూ?!ఢిల్లీ, హర్యానా ఢిల్లీ సరిహద్దులోని సింఘు, స్టాక్ మార్కెట్లు, భారతీయ రిజర్వ్‌బ్యాంకు, టీవీ ఛానెల్స్ ఆవల ఒక సువిశాల భారతదేశం ఉన్నది. అదే అసలైన భారతదేశం. వాస్తవ ప్రజలు నడయాడే నెలవు అది. వారు ప్రతిరోజూ పొలాల్లోనూ, ఫ్యాక్టరీల్లోనూ, గృహాల లోనూ, వీధులలోనూ నిరంతరం శ్రమిస్తుంటారు. తమ దేహాన్ని, ఆత్మను ఏకంగా ఉంచుకోవడమే వారి లక్ష్యం. ఇతర మానవుల మాదిరిగానే వారూ భుజిస్తారు, నిద్రపోతారు, ప్రేమించుకుంటారు, కాలంలో నిలిచే తమ వారసులకు జన్మనిస్తారు, నవ్వుతారు, రోదిస్తారు, చనిపోతారు. వారిలో అత్యధికులు తమ జీవితమంతా పేదరికంతో, నిరుద్యోగంతో ఎడతెగని పోరాటం చేస్తూనే ఉంటారు. పేదరికం, నిరుద్యోగం బీదలను, మధ్యస్థాయి ఆదాయం కలవారిని వేరు చేస్తాయి. అలాగే అభివృద్ధి చెందిన దేశాలను, అభివృద్ధి చెందుతున్న దేశాలనూ వేరు చేస్తాయి. ఆ రెండిటిని సంపూర్ణంగా రూపుమాపడమే భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశం ఏకైక ధ్యేయం. భారత ప్రజలలో దారిద్ర్య రేఖ (బీపీఎల్) దిగువన నివశిస్తున్న వారు దేశ జనాభాలో 28 శాతంగా ఉన్నారని యుఎన్‌డిపి పేర్కొంది. నిరుద్యోగిత రేటు (2020 డిసెంబర్ 13తో ముగిసిన వారంలో) 9.9 శాతం అని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' తెలిపింది. ప్రజలను పీడిస్తున్న ఈ దుర్భర సమస్యలను పరిష్కరించే విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకుంటున్నాయా? భారత ప్రజలకు యూపీఏ ప్రభుత్వాల (2004-%--%-14) మహోన్నత సేవ 27 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి విముక్తి చేయడమేనని నేను భావిస్తున్నాను. ఇది, కలకాలం గుర్తు పెట్టుకోదగ్గ పాలనా విజయం. ఇతర సంక్షేమ చర్యలు, కార్యక్రమాలను రూపొందించి అమలుపరిచినప్పుడు గొప్ప ఫలితాలను సాధిస్తాయి. అందులో సందేహం లేదు. అయితే కొంతకాలం అనంతరం అవి సాధారణ వ్యవహారాలలో అంతర్భాగమైపోతాయి. ఉదాహరణకు 1991 జూలైలో చేపట్టిన రూపాయి విలువ తగ్గింపు చర్యనే తీసుకోండి. మారకం రేటును మార్కెట్ నిర్ణయించేందుకు వీలుగా ఆ చర్యను చేపట్టడం జరిగింది. మరి ఇప్పుడు మార్కెట్ -నిర్ణాయక మారకం రేటు అనేది సాధారణ విషయం. మూడు దశాబ్దాల క్రితం ఆ విధానాన్ని తొలుత ప్రవేశపెట్టినప్పుడు అదొక పథ నిర్దేశక చర్య, మన ఆర్థికవ్యవస్థను ఒక కొత్త పుంతలోకి తీసుకువెళ్ళిన సంస్కరణ. ఎడతెగని పేదరికం, నిరంతర నిరుద్యోగం పర్యవసానాలు భయంకరమైనవి. బాలల్లో పోషకాహారలోపం వాటిలో ప్రధానమైనది. ప్రతి ప్రభుత్వమూ సమీకృత శిశు అభివృద్ధి పథకం, పాఠశాల బాలలకు మధ్యాహ్న భోజనం, పోషణ్ అభియాన్ మొదలైన సంక్షేమ పథకాలను ఏదో ఒక రూపంలో అమలుపరుస్తూనే ఉంది. ఆ పథకాలకు వార్షిక బడ్జెట్‌లలో భారీ మొత్తాలను కేటాయిస్తున్నారు. కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేసినట్టు ప్రభుత్వాలు చెబుతున్నాయి. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సదరు పథకాలు, కార్యక్రమాల అమలు తీరుతెన్నులను నిశితంగా గమనిస్తూ ఉంటుంది. ఆరోగ్యం, పోషకాహారస్థాయిని నియతకాలిక సర్వేల ద్వారా అంచనా వేస్తుంటారు. 2016%--%-18 సంవత్సరాలలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, యూనిసెఫ్ సంయుక్తంగా 'కాంప్రెహెన్సివ్ నేషనల్ న్యూట్రిషన్ సర్వే' (సిఎన్ఎన్ఎస్)ను నిర్వహించాయి. ఇప్పటికి ఇదే చివరి సర్వే. ఈ అధ్యయనంలో వెల్లడయిన విషయాలు చాలా కలవరం కలిగించే విధంగా ఉన్నాయని చెప్పనవసరం లేదు. ఎందుకంటే పోషకాహార లోపం అన్ని వయస్సుల వారి ఆరోగ్యాన్ని పలువిధాలుగా దెబ్బతీస్తుంది. శరీరంలోని ప్రతి అవయవమూ ప్రతికూలంగా ప్రభావితమవుతుంది. రోగనిరోధకశక్తి బలహీనపడుతుంది. శ్వాసకోశ జబ్బులు తీవ్రమవుతాయి. బాధితులు చురుకుతనం కోల్పోతారు. పని చేయగల సామర్థ్యం తగ్గిపోతుంది. బాలల్లో ఎదుగుదల స్తంభించిపోతుంది. వయోజనుల్లో హృద్రోగసమస్యలు తీవ్రమవుతాయి. ఈ ప్రభావాలు సుదీర్ఘకాలం బాధిస్తాయి. దీర్ఘకాలం పాటు పోషకాహారం కొరవడిన పక్షంలో ప్రస్తావిత రుగ్మతలకు లోనుకావడం ఎవరికైనా అనివార్యమవుతుంది. బాలలు వయసుకు తగిన విధంగా ఎదగనప్పుడు వయోజనులైన తరువాత వారు తీవ్ర ఆరోగ్య సమస్యలకు లోనవుతారు. ఈ కారణంగానే ప్రతి బిడ్డకు మొదటి ఐదు సంవత్సరాలపాటు పోషకాహారం పరిపూర్ణంగా అందేలా చూడడం ప్రభుత్వాల బాధ్యత అని యూనిసెఫ్ హెచ్చరించింది. ముఖ్యంగా మొదటి 1000 రోజులు ప్రతి బిడ్డ జీవితంలో చాలా ముఖ్యమైన కాలం. ఈ కాలంలో పోషకాహారం సరైన పాళ్ళలో సమకూరక పోతే వయసు పెరుగుతున్నకొద్దీ ఆరోగ్య సమస్యలకు లోనవుతుంటారు. వయసుకు అనుగుణంగా భౌతిక ఎదుగుదల లేకపోవడమనేది బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో తీవ్రంగా ఉంది. ఆయా రాష్ట్రాలలోని మొత్తం బాలల్లో 37 నుంచి 42 శాతం మంది ఈ సమస్యకు లోనవుతున్నారు. గోవా, జమ్ము-కశ్మీర్‌లలో ఈ సమస్య తక్కువగా ఉంది. వయసుకు అనుగుణంగా ఎదగకపోవడమనే సమస్య గ్రామీణ ప్రాంతాలలో హెచ్చుగా ఉందని, మరీ ముఖ్యంగా నిరుపేద కుటుంబాలలోను, దళితులు, గిరిజనులలోను అధికంగా ఉందని సిఎన్ఎన్ఎస్ నివేదికలో వెల్లడయింది.ఆ నివేదికను జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) నివేదికతో కలిపి అధ్యయనం చేయవలసిన అవసరమున్నది. ఎన్ఎఫ్‌హెచ్ఎన్%--%-4ను 2015%--%16లోను, ఎన్ఎఫ్‌హెచ్ఎస్%--%-5ను 2019-%--%20లోనూ నిర్వహించారు. ఈ సర్వేల వివరాలను ప్రభుత్వం కొద్దిరోజుల క్రితమే వెల్లడించింది. ఈ రెండు సర్వేల మధ్యకాలంలో పోషకాహారలోపంతో బాధపడుతున్న బాలల పరిస్థితి మరింతగా దిగజారింది. బాలల్లో ఎదుగుదల స్తంభించిపోవడం 2015%--%-20 సంవత్సరాల మధ్య మరింత తీవ్రమయినట్టు తెలుస్తోందని సామాజిక శాస్త్రవేత్త దీపాసిన్హా వ్యాఖ్యానించారు. వయస్సుకు అనుగుణంగా ఎదుగుదల లేకపోవడమనేది మానవాభివృద్ధిలో అసమానతలకు సూచకమని ప్రపంచ ఆరోగ్యసంస్థ చెప్పినట్టు ఆమె పేర్కొన్నారు. మరి 2019 మానవాభివృద్ధి సూచీలో మన స్థానం మరింతగా దిగజారిపోవడం లో ఆశ్చర్యమేముంది? ఆహారం అపారంగా ఉంది గానీ తినడానికి మెతుకు లభించని అభాగ్యులు ఎందరో! సమీకృత శిశు అభివృద్ధి పథకం, మధ్యాహ్న భోజనం, పోషణ్ అభియాన్ మొదలైన సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, అమలు పూర్తిగా లొసుగులమయమే. ఏటేటా ఆహారధాన్యాల దిగుబడులు భారీగా ఉంటున్నప్పటికీ ఆ సంక్షేమ పథకాలన్నీ నిర్దేశిత లక్ష్యాల సాధనలో విఫలమవుతున్నాయి. 2020 సెప్టెంబర్‌లో గోధుమలు, బియ్యం నిల్వలు వరుసగా 478 లక్షల మెట్రిక్ టన్నులు, 222 లక్షల మెట్రిక్ టన్నులు. వీటితో పాటు 109 లక్షల మెట్రిక్ టన్నుల మరపట్టని వడ్ల నిల్వలు కూడా ఉన్నాయి.రైతులు ఆహారధాన్యాల దిగుబడులను అపారంగా సాధిస్తున్నారు. భారత ఆహారసంస్థ, ఇతర ప్రభుత్వ ఏజెన్సీలు వ్యవసాయదారుల నుంచి ఆహారధాన్యాలను విస్తృతంగా సేకరిస్తున్నాయి. వాటి సేకరణ, నిల్వకు అవుతున్న ఖర్చును పన్ను చెల్లింపుదారులు నిరభ్యంతరంగా భరిస్తున్నారు. అయినా మన బాలలు కడుపు నిండా, కాదు కాదు, కనీస మాత్రంగానైనా తినడానికి ఆహారం లభించడం లేదు. ఏమిటీ వైరుధ్యం? ఎంత అసంబద్ధత! ఆవేదనతో కూడిన ప్రశ్నలు వేయవలసివచ్చినా ప్రస్తావిత కఠోర వాస్తవాలేవీ ఆశ్చర్యజనకాలు కావు. ఎందుకంటే అవి మన సమాజంలోని ప్రతి ఒక్కరికీ దాదాపుగా తెలిసినవే. ప్రస్తుత కేంద్రప్రభుత్వంలో ఒక్కరంటే ఒక్కరు కూడా ప్రజలను నానా ఇక్కట్లకు గురి చేస్తున్న నిరంతర సమస్యలపై మాట్లాడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నోట్లరద్దు, వరుసగా ఎనిమిది త్రైమాసికాలలో ఆర్థికాభివృద్ధి మందగించడం, కరోనా మహమ్మారి, ఉద్యోగాలు, జీవనాధారాలు కోల్పోవడం, లక్షలాది కార్మికుల వలసలు, 2020%--%-21 ఆర్థిక సంవత్సరం మొదటి రెండు త్రైమాసికాలలో ఆర్థికమాంద్యం మొదలైనవి మన బాలలకు అందుతున్న పోషకాహార స్థాయిని ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. పోషకాహార లోపంతో సహా ఆంత్రోపోమెట్రిక్ సూచకాల స్థాయి మరింత అధ్వాన్నమయింది. మరి మన బాలల ఈ దుస్థితికి బాధ్యత ఎవరిది?

# సామాజిక వివక్షే కట్టుబాటుగా...!

ఉత్తరప్రదేశ్‌లో అత్యున్నత స్థాయిలో ఘనీభవించిన కుల చట్రంలో మనుగడ సాగించడం పెద్ద సాహసమే. ఇక్కడ కుల పక్షపాతం, పితృస్వామిక శక్తుల ప్రాబల్యం బలంగా వ్యాపించి ఉంది. కులాలకు రాజకీయ ప్రతినిధుల అండదండలుంటాయి. ఉన్నావో మొదలుకొని హత్రాస్ వరకు హింస పునరావృతం కావడం చూశాం. మృగప్రాయమైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, గొప్పగా చెప్పుకోవడం పరిపాటి. నలుగురు ఠాకూర్లచే హత్యాచారానికి గురైన బాధితురాలిని, ఆమె తల్లిదండ్రుల అభీష్టానికి భిన్నంగా, ఆ రాత్రికి రాత్రే అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె కుటుంబాన్ని నిఘా నీడలో ఉంచి మరీ ఆ దుశ్చర్యకు పాల్పడ్డారు. పట్టణంలో 144వ సెక్షన్ విధించడం, వారి కుటుంబ సభ్యులను పత్రికల వారితో మాట్లాడడానికి అనుమతించకపోవడం, బాధితురాలి సోదరుడి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయించడం, వారి కుటుంబాన్ని ఇంటికే పరిమితం చేయడం వంటివన్నీ జరిగాయి. ఠాకూర్ కుటుంబీకులు బహిరంగంగా నిరసన తెలియచేయడానికి అనుమతించారు. బాధితురాలి కుటుంబాన్ని మాత్రం బహిరంగంగా బెదిరించారు. వారిని పరామర్శించడానికి వెళ్లిన చంద్రశేఖర్ రావణ్ లాంటి వారికి కూడా హెచ్చరికలు చేశారు. బాధిత కుటుంబం భయంతో వణికి పోయింది. హత్రాస్ అనేది కులాధిక్యత గల పట్టణం. వారిలో ముఖ్యంగా బ్రాహ్మణులు, వైశ్యులు వున్నారు. మురికి కాల్వలు బహిరంగంగా పారే ప్రాంతంలో వాల్మీకులు నివసిస్తారు. వారు ప్రధానంగా పారిశుధ్య కార్మికులుగా వుంటూ ఠాకూర్ల పంటపొలాల్లో వ్యవసాయ పనులు చేస్తారు. ఠాకూర్లకు వారితో పని పడినప్పుడు ఒక మధ్యవర్తిని వారి వద్దకు పంపుతారు. దళితవాడలకు వెళ్లి పనికి రమ్మని అడగడం తమ గౌరవానికి భంగకరమని భావిస్తారు. దళితులు మార్కెట్ నుంచి కొనాలనుకున్నా, షాపు యజమానులు దూరాన్ని పాటిస్తూనే సరుకులు ఇస్తారు. కరోనా మహమ్మారి వల్ల వాడుకలోకి వచ్చిన 'సామాజిక దూరం' అనే పదం అంతకు ముందే ఆ ప్రాంతంలో పాటించబడుతున్నది. ఉత్తరప్రదేశ్ లో కులాల ఆధారంగా అసమానతలనేవి స్పష్టంగా కన్పిస్తుంటాయి. హత్రాస్ దీనికి మినహాయింపు కాదు. దళితులు అగ్రవర్ణాల కాలనీల్లోకి వెళ్లినట్లయితే సామాజిక దూరాన్ని పాటించవలసిన ఉంటుంది. కుల కట్టుబాట్లకు అనుగుణంగా మసులుకోవాల్సి వుంటుంది. కులాంతర చర్చగాని, సామాజిక ఐక్యత గాని లేదు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీకి చెందిన సామాజిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ వివేక్ కుమార్ ఇలా అంటారు. "కుల ఆధిపత్య హిందూ సమాజంలో దళితులు ఎప్పుడూ బహిష్కృతులుగానే ఉన్నారు. నేటికీ వారు అగ్ర కులస్తుల పొలాల్లో పని చేస్తున్నప్పటికీ...వారి దగ్గరకు వెళ్ళడానికి కూడా అనుమతించరు. వారి పశువులను కూడా అగ్ర కులస్తుల పొలాల్లో మేత మేయడానికి అనుమతించరు. ఉదయం బహిర్భూమికి కూడా సుదూర ప్రాంతాలకు వెళ్ళ వలసి ఉంటుంది". ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త అవిజిత్ పాఠక్ ఇలా అంటారు. "నీవు ముస్లిమైనా, దళితుడవైనా, ఆధిపత్య శక్తులు పరిమితులు విధిస్తారు. భారతీయ సమాజంలో ఆధునికత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, కొన్ని సంవత్సరాలుగా భారతీయ సమాజం రోజురోజుకు తిరోగమన దిశలో పయనిస్తోంది. వినిమయతత్వం పట్ల విపరీతమైన మోజుతో పాటు, తిరోగమన భావాలు వ్యాపిస్తున్నాయి. మతమనేది ప్రధానమైనదిగా మారింది. ఉత్తరప్రదేశ్‌లో అత్యున్నత స్థాయిలో ఘనీభవించిన కుల చట్రంలో మనుగడ సాగించడం పెద్ద సాహసమే. ఇక్కడ కుల పక్షపాతం, పితృస్వామిక శక్తుల ప్రాబల్యం బలంగా వ్యాపించి ఉంది. కులాలకు రాజకీయ ప్రతినిధుల అండదండలుంటాయి. ఉన్నావో మొదలుకొని హత్రాస్ వరకు హింస పునరావృతం కావడం చూశాం. మృగప్రాయమైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, గొప్పగా చెప్పుకోవడం పరిపాటి". "ఈ పరిస్థితి ఎప్పుడూ ఉన్నదే. అయినా, హత్రాస్ విషాదం తరువాత మీడియా దృష్టికి వచ్చింది. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ ప్రారంభం నుంచి క్షత్రియులను సమర్థిస్తూ, వారిపై నమ్మకం వుంచుతున్నాయి. దేశ విభజన తరువాత ఈనాడు భారతీయ జనతా పార్టీ అధికారంలో వున్నది కాబట్టి వారు అధికార కులంగానే భావిస్తారు. యు.పి లో కాంగ్రెస్ పలుకుబడి ఉచ్ఛస్థితిలో ఉన్న సమయంలో, మాయావతితో లేని దళిత కులాలను తమ సామాజిక కూటమిగా ఎన్నుకున్నారు. వెనుకబడిన తరగతులలో మౌర్యాలను మొదలుకొని, మల్లాలు, పాసీల వరకు నూతన కూటమిని ఏర్పరుచుకున్నారు. కళ్యాణ్ సింగ్, ఉమాభారతి అధికారంలో ఉన్నంత కాలం లోధాలు వారితోనే వున్నారు. మల్లాలు రామునితో తమకు ఉన్న అనుబంధాన్ని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారు. పరుశురాముని శ్వేదం నుంచి తాము ఉద్భవించినట్టు పాసీలు చెప్తారు. ఒకవైపున యు.పి లో 9 శాతం ఠాకూర్లు, పూర్తిగా వెనుకబడిన తరగతుల నుంచి 32 శాతం ఓటర్లు బిజెపి వైపు ఉన్నారు. ప్రధాన మంత్రిని కూడా వెనుకబడిన తరగతుల వాడిగా చెప్పుకోవడానికి ఇష్టపడతారు! 2017 విధానసభ ఎన్నికల్లో 200 చిన్న సమావేశాలు కుల ప్రాతిపదికన జరిగాయి. ఈరోజున కుల సమీకరణలు ఎంత తీవ్రంగా ఉన్నాయంటే, పై స్థాయిలో ఉన్న పోలీసు అధికారుల్లో, జిల్లా మెజిస్ట్రేట్ కోవిడ్ పునరావాస కేంద్రాలలో కూడా ఈ సామాజిక గ్రూపుల ప్రాబల్యాన్ని గమనిస్తాం. ఈ నలభై ఒక్క శాతమే రాష్ట్రంలో ఆధిపత్య శక్తిగా కనబడుతుంది'' అంటారు ప్రొఫెసర్ పాఠక్. ఈ కుల సమీకరణలు...2017 నుంచి ఎన్‌కౌంటర్ పేరుతో దళితులను, ముస్లింలను ఏరిపారేస్తున్నారనే వాదనకు మినహాయింపు లేని సాక్ష్యంగా వున్నాయి. యు.పి లో హత్రాస్ ఒక చిన్ని ప్రాంతం. హత్రాస్ ఢిల్లీకి అత్యంత సమీపంలో వున్నదనే విషయం మన దృష్టిలో వుండాలి. కాబట్టి హత్రాస్‌లో బిజెపి జరిపే ప్రతి చర్యా ఢిల్లీ, రాజస్థాన్, బీహార్‌పై ప్రభావం చూపుతుంది. కుల, వర్గ అసమానతలు, ఆధిక్యతలతో కూడిన చైతన్యం మధ్యతరగతిలో గమనిస్తామని ప్రొఫెసర్ పాఠక్ చెప్తారు. తన మాటల్లోనే చూద్దాం. "వలస కార్మికుల సంక్షోభ సమయంలో, మధ్యతరగతి ఉన్నత వర్గాలు ఏ విధంగా ప్రవర్తించాయో మనం గమనించాం. అప్పుడు కూడా వారు అమెజాన్ సరుకులు, ఆహారం, చేపలు, చికెన్



అందుతాయో లేదో అనే దానిపైనే దృష్టి పెట్టారు. అత్యంత నీచమైన అంటరానితనం పాటించారు. పనివారు లిఫ్ట్ ఎక్కవచ్చా, కూరగాయలు అమ్మేవారు కాలనీ లోకి ప్రవేశించవచ్చా అనే అంశాలు ముందుకొచ్చాయి. కొన్ని సందర్భాలలో బిజెపి శాసనసభ్యులు అమ్మకందారులను అవమానించటం, వారి ఆధార్ కార్డు అడగటం గమనిస్తాం".

గత కొన్ని సంవత్సరాలుగా కుల విభేదాలు బాగా పెరిగాయి. కేవలం సాధారణమైన కులాధిపత్యమే కాదు, దళిత సమాజంలో కూడా కరుడుగట్టిన కుల విభేదాలు పొడచూపాయి. ప్రతి విషయం తమ రాజకీయ అవసరాలను బట్టి అంచనా వేయబడుతుంది. అధికార యంత్రాంగం లేక రాజకీయ విభాగం చాలా చురుగ్గా కుల, ఉపకుల అస్తిత్వ మంటలను, రాజకీయాలను ఏ స్థాయికి తెచ్చిందంటే ద్విజులు (బ్రాహ్మణులు) కానివారు, బిఎస్‌పి తో కానీ, ఎస్‌పి తో గాని కలవడానికి వీలులేనంతగా జాగ్రత్త పడింది. ఈ పరిస్థితుల్లో చిన్న కులాలు అవినీతిపై, ఆధిపత్య కులానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయడం చాలా కష్టం అవుతుంది. "వీటి ప్రభావాలను గురించి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం వాడే భాషనే బిజెపి యేతర ప్రభుత్వాలు కూడా అనుసరించే ప్రయత్నం చేస్తున్నాయి." అంటారు ప్రొఫెసర్ పాఠక్. సామాజిక పునర్నిర్మాణం ఎజెండాగా పని చేయవలసిన అవసరం ఉంది. అన్నిటికంటే అభివృద్ధికే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంది. మనం ఇప్పుడు నేరం ఎవరు చేశారనే దాని ఆధారంగా తీర్పులు ఇచ్చే కాలంలో జీవిస్తున్నామంటారు బరేలి కి చెందిన విశ్రాంత విద్యావేత్త, సామాజిక కార్యకర్త ఇనుముార్ రెహమాన్. ఒకవేళ దళిత లేక ముస్లిం యువతిపై అఘాయిత్యం జరిగినట్టయితే మీడియా గాని, అధికార యంత్రాంగం లోని అన్ని విభాగాలు గాని కేసు నుంచి పక్కదారి పట్టించడానికే ప్రయత్నిస్తాయి. ముంబైలో రాజ్‌పుట్ హీరో ఆత్మహత్య చేసుకున్నప్పుడు యు.పి లోని చానళ్లన్నీ నిరంతరాయంగా ప్రసారం చేశాయి. కానీ గోండా జిల్లాలో ముగ్గురు దళిత యువతులపై యాసిడ్ దాడి జరిగినప్పుడు అదే మీడియావారికి వార్తగా కనబడలేదు. హత్రాస్‌లో జరిగింది కుల దురహంకార హత్యగా నిరూపించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇతర ప్రదేశాలలో వారి ఆత్మగౌరవంపై, విలువలపై దూషణలతో దాడిచేయడం జరుగుతుంది. సెక్స్ వర్కర్‌పై అఘాయిత్యం జరిగినా అది అత్యాచారం కిందికే వస్తుంది కదా? కొన్ని శక్తులకు స్వేచ్ఛగా వ్యవహరించే హక్కును కల్పించినట్టుగా కనిపిస్తుంది. వారి కోసం ప్రత్యేకమైన నియమాలు రూపొందించబడ్డాయి. హత్రాస్, ఉన్నావో ఇతర ప్రదేశాల్లో జరిగే సంఘటనలు కలతపరిచే విధంగా ఉన్నాయి. ఇది అధికారాన్ని దుర్వినియోగ పరచడమే. ఇవన్నీ అనాగరికమైన, ఆధిపత్యంతో కూడిన పురుషాధిక్య లక్షణాలే. విషపూరిత భావాలను, మనుషుల మధ్య నిర్మితమైన అడ్డుగోడలను, తొలగించటానికి మనకు అనేక సంవత్సరాలు పట్టవచ్చు. ఈ విధానాలు భారతీయ సంస్కృతికి ఎంతో హాని చేస్తాయి. ఈ గాయాన్ని మాన్పడానికి సుదీర్ఘకాలం పట్టవచ్చు. ఈ సామాజిక క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడాల్సి వుంది. ఎందువల్లనంటే హిందూత్వ శక్తుల దూకుడు వల్ల నిన్నటి స్నేహితులే నేటి శత్రువులుగా మారిన పరిస్థితిని చూస్తున్నాం. చరిత్ర అదే మార్గం చూపుతుంది. కానీ, చరిత్రే అద్భుతాలు సృష్టిస్తుందని, మనం నిస్తేజంగా నిరీక్షించలేం. యు.పి లో గానీ, మరెక్కడైనా గానీ ఇలాంటి విషపూరిత పరిస్థితిని ఎదుర్కోవడానికి మనం చేయగలిగినంత చేయాలి. మనం ఎక్కడో ఒకచోట నుంచి ప్రారంభించాలి. హత్రాస్ బాధితురాలికి న్యాయం జరగడమనేది మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. అది యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి తీవ్రమైన హెచ్చరిక కావాలి. కుల సంబంధమైన తప్పుడు మార్గాలను తొలగించే కార్యక్రమాలకు ప్రాముఖ్యతను పెంచాలి.

# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మహాజన సభ

పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 19 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పరిధిలోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మహాజన సభ పైనంపల్లి సంఘం కార్యాలయం ముందు ఈరోజు 11 గంటలకు సంఘం అధ్యక్షులు మరియు డీసీఎంఎస్ డైరెక్ట్ అయినా డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది 2019బి 20 20 సంవత్సరం ఆడిటర్ రిపోర్ట్ ఆమోదించటం మరియు 2020 బి20 21 సంఘము యొక్క జమా ఖర్చులు ఆమోదించుట అంచనా బడ్జెట్ ఆమోదించటం జరిగినది అధ్యక్షులు అయిన డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘం రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు మరియు జింకు తదితరాలు అందించడం జరిగినది 20బి 21 సంవత్సరం లోను సభ్యులకు 116 మంది సభ్యులకు 36 లక్షల 20 వేల రూపాయలు పంట రుణం రైతులకు ఇప్పించడం జరిగింది60 సంవత్సరముల లోపు గల సభ్యులకు కు గ్రూపు ఇన్సూరెన్స్ మరియు వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కల్పించినారు సంఘం సభ్యులకు అందరి సహకారంతో ఒక గోడం నిరూపించుకుంటామని సభ్యులందరూ సహకరించవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలోపైనంపల్లి గ్రామ సర్పంచి శ్రీమతి కె విజయలక్ష్మినేలకొండపల్లి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎడవల్లి సైదులుమారగాని నరసింహారావు



చిట్టా నారపరెడ్డి మారగాని వీరబాబు సంఘం పాలకవర్గ సభ్యులు సంఘ సభ్యులు రైతులు సీఈవో సిబ్బంది పాల్గొనడం జరిగింది

## నూతన ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన



వేడిపల్లి, డిసెంబర్19 (ప్రజాపాలన) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్లోని సేజ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఉన్న గణపతి ఆలయం రోడ్డు విస్తరణలో తొలగించుట వలన ప్రక్కనే నూతన ఆలయ నిర్మాణం పనులకు శంకుస్థాపన మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పీఠాధిపతులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటి మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి, కార్పొరేటర్ సుభాష్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై కి సన్మానం



వలిగొండ ప్రజాపాలన : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై రాఘవేందర్ గౌడ్ ను కంచనపల్లి గ్రామానికి చెందిన కూసు వేణురెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు,పంచాయతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో పులమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి,దేగల అంజయ్య ,బెల్లి చంద్రశేఖర్,మధుకర్,కొత్త వెంకటేశం,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పైళ్ల



వలిగొండ ప్రజాపాలన తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాల వారికి సమాన ప్రాధాన్యత కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో క్రిస్మస్ సందర్భముగా ఆయన కేకు కత్తిరించి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాల వారిగా ముస్లింలకు రంజాన్ కిట్లు,హిందువులకు బతుకమ్మ చీరలు,క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తుందని,టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాల వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ధరణి పోర్టల్ లో కొనసాగుతున్న రిజిస్టేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించి శనివారం రిజిస్టేషన్ చేయించుకున్న వారికి 1 బి సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు,వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాలనర్సింహ,సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్,ఎంపిటిసిలు పలుసం రమేష్,కుందారపు యశోదా కొమురయ్య,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పనుమటి మమత నరేందర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,ఎంపిడిఓ గీతారెడ్డి,తహశీల్దార్ నాగలక్ష్మి,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం నాయకులు ధర్నా రాస్తారోకో

వలిగొండ ప్రజాపాలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లన్నీ పూడ్చి మరమ్మతులు చేపట్టాలని సిపిఎం,సిపిఐ ఆధ్వర్యంలో తోర్రుర్ చౌరస్తా వద్ద,టేకుల సోమారం వద్ద ధర్నా చేపట్టి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వర్షాలకు రోడ్లన్ని గుంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఇటీవల కమ్మగూడెం సమీపంలో రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడి ఒక ప్రయాణికుడు మృతి చెందాడని,ద్విచక్ర వాహన దారులు రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే జంకుతున్నారని,ప్రజాప్రతినిధులు,అధికారులు వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తుర్కపెల్లి సురేందర్,సిర్పంగి స్వామి,కూర శ్రీనివాస్,కల్కురి రాంచంద్రం,కందాడి సత్తిరెడ్డి,కిష్టయ్య,గర్దాసు నర్సింహ పాల్గొన్నారు.



# మత్స్యకారుల ఆర్థిక వృద్ధికి కృషి

### బిసి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బిఆర్.కృష్ణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( ప్రజాపాలన ) : బిసి కుటుంబాలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, వైద్యపరంగా ఎదగాలని రాష్ట్ర బిసి సంఘం ప్రధాన కార్యదర్శి బిఆర్ కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్ర మత్స్యకారుల సంఘం పొలిట్ బ్యూరో మెంబర్ గా లింగనపల్లి రాజేశ్వర్ ముదిరాజ్ ను నియమించిన సందర్భాన్ని పురస్కరించుకొని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిసిలు అందరూ సమన్వయంతో, సమైక్యంగా, ఏకతాటి పై నడవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. రాజకీయ చట్ట సభలలోకి ముదిరాజ్ లు రావాలని సూచించారు. గ్రామ స్థాయి ఎన్నికల నుండి ఎంపి ఎన్నికల వరకు జరిగే ఎన్నికలలో పోటీ చేయాలని అన్నారు. ముదిరాజులు, మత్స్యకారులు ఐక్యంగా ఉంటేనే ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్షా సదస్సును జయప్రదం చేయండి


### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్19(ప్రజాపాలన): ఈనెల 26వ తేదీన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహించే ఉమ్మడి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల్, నిర్మల్, జిల్లాల ఎమ్మార్పీఎస్ సమీక్ష సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని చిర్ర కుంట గ్రామము లో ఏర్పాటుచేసిన సమావేశంలో కేశవ్ రావు మాట్లాడుతూ ఇట్టి సదస్సులో ముఖ్యంగా ఎస్సీల వర్గీకరణ సాధన పై సామాజిక తెలంగాణ, రాష్ట్ర సాధన, మహాజన రాష్ట్ర సాధన, పై సమీక్ష ఉంటుందన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహాజన సోషలిస్ట్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. సమీక్ష సదస్సుకు ఉమ్మడి జిల్లా లోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ రాష్ట్ర నాయకులు, నాలుగు జిల్లాల కమిటీ నాయకులు, అన్ని మండలాల కమిటీ నాయకులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, మేధావులు, ఈ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మోతే గోవింద్, శంకర్, రవి కుమార్, మల్లేష్, తిరుపతి, మహేష్, చరణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణ

### బివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకట్ రాములు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( ప్రజాపాలన ) : బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణలో భాగంగా 18, 19, 20 తేదీలలో వివిధ జిల్లాలలో కమిటీలు వేశామని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ వెంకట్ రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలకు గాను 30 జిల్లాల కన్వీనర్లను నియమించడం జరిగిందని అన్నారు. జనగామ జిల్లా కు గొరిగె ఉపేందర్, కరీం నగర్ జిల్లాకు చల్లోజి రాజు చారి, పెద్దపల్లి జిల్లాకు చంద్రగిరి సంజీవ్, కో కన్వీనర్గా రంగు మహేష్, వరంగల్ అర్బన్ రూరల్ జిల్లాలకు వనపర్తి కరుణాకర్, కూసోజి రాజమౌళి, ములుగు జిల్లాకు మడి సాయిబాబు, భూపాలపల్లి జిల్లాకు జోగుల సమ్మయ్య, కో కన్వీనర్ గా కుమారస్వామిలను నియమించడం జరిగిందని అన్నారు. 20వ తేదీ రోజు మహబూబాబాద్, భద్రాద్రి, కొత్త గూడెం, ఖమ్మం జిల్లాలకు కూడా నియమించడం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాట శంకర్, అమరేశ్వర్, డి. వెంకటేశ్వర్ రావు, మహిపాల్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



బీరుపూర్, డిసెంబర్ 19 (ప్రజాపాలన): బీరుపూర్ మండలం కందేనకుంట గ్రామంలో ఇటీవల గడ్డం పోశవ్వ ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అయిన సంగతి తెలిసిందే. శనివారం రోజున ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి కుటుంబాన్నీ పరామర్శించి నిరుపేద కుటుంబానికి 7 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ పాత పద్మ రమేష్ వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు గుడిసె జితేందర్ ఎడ్ల శ్రీనివాస్ యంపిటీసీ అడేపు మల్లేశ్వరి తిరుపతి రంగు లక్ష్మణ్ చేరుపూరి సుభాష్ చిక్కుల్ల రవి జుంజురు శంకర్ మేర్గు రమేష్ చుంచు అభిలాష్ పాల్గొన్నారు.

## చక్కటి శారీరక సామర్థ్యానికి ఆటలే దోహదం



బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో క్రిక్11 బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి శ్రీ రాములు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతీ స్కూల్ లో క్రీడాప్రాంగణం తప్పనిసరిగా ఉండాలినీ పిల్లలకు శారీరక సామర్థ్యం పెంపు ఆటలతోనే సాధ్యమన్నారు. శ్రీ రాములు యాదవ్ స్థానిక యువకులతో కలిసి కాసేపు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ చేశారు. నేటి యువతరానికి క్రీడా ప్రాంగణాలు అందుబాటులో లేకపోవటం బాధాకరమన్నారు. చక్కటి శారీరక సామర్థ్యం పెంపునకు క్రికెట్ దోహదపడుతుందన్నారు. ప్రతీ పాఠశాలలో కళాశాల ఆవరణలో క్రీడామైదానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరిగేందుకు వ్యాయామ తోపాటు ఆటలు ఎంతో ఉపయుక్తమన్నారు అందెల శ్రీరాములుయాదవ్. ఈ కార్యక్రమంలో క్రీడాప్రాంగణం యజమాని కొండల్ రెడ్డి, పాల్వాయి లక్ష్మణ్, అనిల్, జెనిగె శ్రీశైలం యాదవ్, దొడ్డి మల్లికార్జున్ సహా యువకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



జగిత్యాల, డిసెంబర్ 19 (ప్రజాపాలన): రాయికల్ మండలం ఇటిక్యాల్ గ్రామంలో 4 కోట్ల 2 లక్షలు మూటపల్లి గ్రామంలో 4 కోట్ల 2 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యాములకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత శంకుస్థాపన చేశారు. ఇటిక్యాల్ గ్రామంలో రజక ఒడ్డెర సంఘ భవనాలకు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ అనంతరం గ్రామంలో 3 లక్షల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే జడ్పీ చైర్ పర్సన్ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుద్య సంధ్యారాణి జడ్పీటీసీ అశ్విని జాదవ్ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## 9 వ డివిజన్ లో ప్యాచ్ వర్క్ ల కు కార్పొరేషన్ మేయర్ వినతి



బాలాపూర్ : ప్రజాపాలన: బడ0గ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదరుగుల్ గ్రామం లో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ కార్పొరేషన్ మేయర్ కు వినతి సమర్పించారు. ఆయన మాట్లాడుతూ..... అశోక్ రెడ్డి కాలనీ,ఓల్డ్ విలేజ్ లో, ఎం. వి. ఎస్. ఆర్ కాలేజ్ ముందు కాలనీ లలో కొత్త గా డ్రైనేజీలు సిసి రోడ్లు ఈ డివిజన్ లో సీసీ ప్యాచ్ వర్క్ పనులు మరమ్మతులు చేయాలని కోరుతూ బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. మేయర్ స్పందించి జనరల్ ఫండ్ కింద గాని మంత్రి ఆదేశానుసారం గా ప్యాచ్ వర్క్ లు చేపిస్తామన్నారు.

## క్రిస్మస్ కానుకలు మంత్రి పంపిణీ



బాలాపూర్ : ప్రజాపాలన : మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్ నగర్ డివిజన్ ఇంద్ర హిల్స్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, మంత్రితో కేక్ కట్ చేయించి అందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.... 2020 సంవత్సరంలో అందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం, రానున్న నూతన సంవత్సరంలో మరో క్రిస్మస్ కు అందర్నీ ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా చూడాలని ప్రభువును వేడుకున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు మతాలకు అతీతంగా శ్రేయోభిలాషిగా ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనిత దయాకర్ రెడ్డి, ఆకుల అరవింద్, బెర బాలకిషన్ (బాలన్న) క్రిస్మస్ చర్చి ఫాదర్, క్రిస్మస్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విరవెళ్ళి రాజేష్ టిడిపి కి రాజీనామా..



ఖమ్మం డిసెంబర్ 19 ప్రజాపాలన: ఖమ్మం నగర తెలుగుదేశం పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న విరవెళ్ళి రాజేష్ పార్టీ కి రాజీనామా చేశారు.గత 12 ఏళ్లుగా పార్టీ లో కొనసాగుతున్న రాజేష్ 30 డివిజన్ పార్టీ అధ్యక్షుడిగా పార్టీకి సేవలందించారు.వ్యక్తిగత కారణాల వలన డివిజన్ అధ్యక్ష పదవికి.పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు గా రాజేష్ తెలిపారు. తనకు సహకరించిన వారందరికి అయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎర్రుపాలెం మండలంలో శుద్ర పూజల కలకలం

మధిర, డిసెంబర్ 19, ప్రజాపాలన :గుప్తనిధులు ఉన్నాయన్న అత్యాశతో ఒక కుటుంబం రుద్ర పూజలు నిర్వహిస్తూ ఓ మైనర్ బాలికను బలి ఇచ్చేందుకు సిద్ధం చేశారన్న విషయం శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. గడిచిన 20 రోజులుగా ఈ తంతు కొనసాగుతుండగా, మైనర్ బాలిక అదృశ్యం నేపథ్యంలో తల్లి ఫిర్యాదు తో ఈ విషయం వెలుగులోకి రావడం జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి .మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన గద్దె నరసింహారావు అనే వ్యక్తికి చెందిన ఇంట్లో గుప్త నిధులు ఉన్నాయని తెలిసింది. బెంగుళూరుకు చెందిన రుద్ర దేవత పూజ నిర్వహించే ఓ వ్యక్తి సూచనలతో తన ఇంట్లో నరసింహారావు సుమారు 30 అడుగుల లోతు గుంట. ను గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో తీయించాడు. ఈ గ్రామంలో లో వారి పూజలు చేస్తున్న వీరు మైనర్ బాలిక ను ఈ పూజలో కూర్చుండబెట్టి ప్రధానంగా పూజలు నిర్వహించే వారని సమాచారం. బాలికకు అనారోగ్యం ఉన్నదన్న కారణాన్ని బూచిగా చూపి దేవతా పూజలకు పరోక్షంగా వీరు వ్యవహరించారని గ్రామస్తులు చెప్పుకోవడం గమనార్హం.. కాగా 2 రోజుల క్రితం బాలిక తల్లి తమకు బంధువైన వెల్లంకి రాణి ని కూతురి ఆరోగ్యం విషయమై గుంటూరు జిల్లాలోని పెదకాకాని దేవాలయానికి వెళ్లి పూజలు నిర్వహించుకుని రావాలంటూ పంపించారు. దర్శనం చేసుకుని తిరిగి శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి చేరుకున్న రాణి కి తన 16 ఏళ్ళ కూతురు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైంది. ఈ విషయమై గద్దె నరసింహారావు అతని కుటుంబ సభ్యులను ప్రశ్నించడంతో వారులి లిపొంతన లేని సమాధానాలు ఇవ్వడం రెండు రోజుల్లో వస్తుంది ఎక్కడికి పోతుందిలే అంటూ నమ్మించే ప్రయత్నాలు చేయడంతోలి అనుమానం వచ్చిన ఆమె స్థానికులతో ఈ విషయాన్ని ఆవేదనతో రోదిస్తూ పేర్కొంది. దీంతో గడిచిన 20 రోజులుగా ఇంట్లో కొనసాగుతున్న రుద్ర పూజలు విషయమై అనుమానాలు వ్యక్తం చేసుకుంటున్న పలువురు వెల్లంకి రాణి తన కూతురు కనిపించడం లేదంటూ చెప్పడంతో సదరు బాలికను బలిచ్చేందుకు ముందస్తు పూజలు చేశారని ఆ ప్రయత్నంలో భాగంగానే బాలిక తల్లిని కాకాని కి పంపించారు అంటూ ఆరోపణల అభిప్రాయాలు వెల్లడయ్యాయి. దీంతో ఈ విషయమై అదృశ్యమైన బాలిక తల్లి వెల్లంకి రాణితో ఎర్రుపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఫిర్యాదు అందుకున్న ఎర్రుపాలెం ఎస్ఐ గోపాల్ కానిస్టేబుల్ తో కలిసి శుక్రవారం రాత్రి రేమిడిచర్ల గ్రామానికి చేరుకొని నరసింగరావు ఇంట్లో ఫిర్యాదు విషయమై విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని నరసింహారావు తో పాటు కుటుంబ సభ్యులు అడ్డుకొని వారించి ఇంట్లోకి రానివ్వకపోవడం తో విషయాన్ని ఎస్ఐ ఉదయ్ కిరణ్ కు సమాచారం అందించారు. దీంతో విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసిన ఎస్ఐ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన స్థలంలో పరిశీలించారు. విచారణలో భాగంగా గ్రామస్తులు కూడా వెల్లడించిన ఫిర్యాదుల నేపథ్యంలో గద్దె నరసింహారావు కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా శుక్రవారం

## 20 రోజులుగా కొనసాగుతున్న వైనం కనిపించకుండాపోయిన మైనర్ బాలిక



మధ్యాహ్నం కాకాని నుండి ఇంటికి తిరిగి వచ్చిన వెల్లంకి రాణి తన కూతురు విషయమై హడావుడి చేస్తుండటంతో, ముందస్తుగా మేల్కొన్న నరసింహారావు కుటుంబం ఇంట్లో గొయ్యి పూర్తి చేసేందుకు, పూజకు ఉపయోగించిన వస్తువులను పటాలను ఇతర సామాగ్రిని అక్కడినుంచి తొలగించడం వంటి చర్యలను చేపట్టినట్లు పోలీసులు ఆనవాళ్లు గుర్తించడం గమనార్హం. కాగా రుద్ర దేవత పూజలు నిర్వహించడం మైనర్ బాలికను ఇందుకు ఉపయోగించారని, సదరు బాలిక కనిపించకుండా పోయిన విషయం శుక్రవారం రాత్రి 10 గంటల తర్వాత వెలుగు చూసినప్పటికీ గ్రామంలో ప్రజలు పెద్దఎత్తున సంఘటనా స్థలానికి చేరుకోవడం ఆ నోటా ఈ నోటా ఈ విషయం మండలంలో చర్చనీయాంశం అయింది. కాగా కనిపించకుండా పోయిన బాలిక ఏమైంది అన్న విషయం పోలీసుల విచారణలో వెలుగుచూసే అవకాశం ఉంది. ఈ సంఘటనకు సంబంధించి ఎర్రుపాలెం ఎస్ఐ ఉదయ్ కిరణ్ విచారణ నిర్వహిస్తున్నారు.

## అమీర్ పేట లో ప్యూర్ అండ్ నేచురల్ నూతన స్టోర్ ప్రారంభం




అమీర్ పేట, డిసెంబర్ 19, ప్రజాపాలన :తాజా కూరగాయల,పండ్ల మార్కెట్ లో పేరెన్నికగన్న ప్యూర్ అండ్ నేచురల్ సంస్థ తమ నూతన స్టోర్ ని ఎస్ ఆర్ నగర్ లో ప్రారంభించింది.నాణ్యత, ప్రమాణాలు పాటిస్తున్నందునే హైదరాబాద్ నగరంలో తమ 24 వ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని,తమ వద్ద తాజా కూరగాయలు, పండ్లు సరసమైన ధరలకు లభిస్తాయని నిర్వాహకులు శివరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా డాక్టర్ జి. సురేష్ కుమార్,డాక్టర్ ప్రియంవద లు పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు.

## రోడ్డు ప్రమాదలపై అవగాహన కార్యక్రమం



మధిర, డిసెంబర్ 19, ప్రజాపాలన : మధిర పట్టణంలో మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు, రవాణా మరియు హైవేస్, కేంద్ర ప్రభుత్వం వారి సౌజన్యంతో షేర్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మధిర అంబేద్కర్ సెంటర్లో రోడ్డు ప్రమాదాలు మరియు వాహనదారుల సంరక్షణపై అవగాహన కార్యక్రమము చేపట్టినారు. ఈ కార్యక్రమంలో షేర్ సంస్థ డైరెక్టర్ జీ. గోపాలరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోలీసు శాఖ నుండీ డి. చీమా పాల్గొని ప్రయాణికులకు పలు ట్రాఫిక్ రూల్స్ ,చట్టాల గురించి సంపూర్ణగా తెలియపరిచారు. ట్రాఫిక్ రూల్స్ పై వివిధ ఫ్లెక్సీలతో ఏర్పాటు చేసిన ప్రచార రదాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా ప్రముఖ జానపద కళాకారుడు, సామాజిక సేవకుడు లంకా కొండయ్య షేర్ సంస్థ కళాబృందంతో కలిసి పలు జానపద గీతాలు తో రోడ్డు ప్రమాదాల గురించి ట్రాఫిక్ రూల్స్ పై కళజాత నిర్వహించారు .మరియు ప్రాటికల్ గా రోడ్డు ప్రమాదం జరిగితే ఏవిధంగా ఉంటుంది అనేది లఘునాటిక ద్వార వివరించారు. ప్రమాద నివారణ లపై ప్రత్యేక బుక్లెట్, కరపత్రాలు ఆవిష్కరించారు. అనేక వాహనదారులకు మధిర పట్టణంలో ప్రచారవాహనం.మైకు ద్వార ప్రచారం చేస్తూ 10,000 కరపత్రాలను వివిధ గ్రామాలకు, పట్టణాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేర్ సంస్థ ప్రతినిధులు, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

**జిల్లా గ్రంథాలయం సంస్థ అధ్యక్షుడు సనగారి కొండల్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( ప్రజాపాలన ) : ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేశామని జిల్లా గ్రంథాలయం సంస్థ అధ్యక్షుడు సనగారి కొండల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్పల్లి మండల పరిధిలోని ఏ గ్రామస్థులైనా మృతి చెందితే, వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహకారం అందజేయబడునని అన్నారు. అందులో భాగంగా నర్సాపూర్ గ్రామంలో దౌలత్ బి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి పంపిన నగదును డిసిసిబి డైరెక్టర్, పి ఏ సీ ఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫసియుద్దీన్, మండల నాయకులు బట్టు రమేష్ తో కలిసి నర్సాపూర్ గ్రామంలోని మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించామని పేర్కొన్నారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకునీ ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండు, నాయకులు పవన్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాపులను రక్షించుట కొరకే యేసు మానవునిగా జన్మించాడు

**సువార్త ప్రసంగీకులు బ్రదర్ రాజీవ్ డానియేల్ (ఒరిస్సా)**

**సిరిపురం లో తెలుగు బాప్టిస్ట్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు**



మధిర, డిసెంబర్ 19, ప్రజాపాలన :లోకంలోని పాపులను పరిరక్షించేందుకు ఏసు మానవుని రూపంలో జన్మించాడని ఏసు లోక రక్షకుడు అని బ్రదర్ రాజీవ్ డానియల్ (ఒరిస్సా) పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ సంఘం అంగరంగ వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలను రెవ' యం బెంజిమెన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సెమీ క్రిస్మస్ లో వేడుకలకు ఒరిస్సా రాష్ట్రం నుండి బ్రదర్ రాజీవ్ డానియల్ ముఖ్య ప్రసంగీకులు హాజరై ఏసు సువార్తను ఉ ప్రకటించారు. దేశంలోని ప్రపంచంలోని మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని పాపం పేచ్చి మీరి పోతుందని, మానవులంతా లోక ఇతిహాసాలపై మోజుపడి జీవిస్తున్నారని వారు తెలిపారు. పాపు లారా..! ఆ త్రియేక దేవుడు యేసు రాకడ సమీపిస్తుంది ప్రతి ఒక్కరు మా మారుమనస్సు పొంది.. బాప్తిసం తీసుకొని.. ఆత్మ శుద్ధి తో యేసుని కొనియాడాలని వారు సూచించారు.కరోనా మహమ్మారి కంటే భయంకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని దేశం కలుషితమై పోయిందని మనిషిని మనిషి ప్రేమించకుండా ధనం కోసం కొట్టుకుంటున్నారని వారన్నారు. బైబిల్ గ్రంథంలో చెప్పిన విధంగా పాపుల పరిరక్షణ కొరకు యేసు మానవ రూపంలో జన్మించాడని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసును వెంబడిస్తూ యేసు అడుగుజాడలలో.. పరిశుద్ధాత్మతో... బాప్తిసం తో... యేసుని పూజిస్తే నే పరలోక రాజ్యం దక్కుతుందని దేవుని ప్రేమలో ప్రతి ఒక్కరు జీవించాలని వారు సూచించారు. అనంతరం క్రైస్తవులు రెవ" ఎం బెంజిమెన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కొవ్వొత్తుల వెలుగులో జీసస్ ను ఘనంగా పూజించారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆత్కూరు, వంగవీడు సిరిపురం తెలుగు బాప్టిస్ట్ సంఘం నుండి సుమారు వెయ్యి మంది క్రైస్తవులు సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సాల్మన్ రాజు, తిమోతి మరియు తెలుగు బాప్టిస్ట్ సంఘం, యువజన విభాగం పాల్గొన్నారు.

## మహంకాళి వీర వెంకయ్యకి నివాళులు

మధిర, డిసెంబర్ 19, ప్రజాపాలన :మా మిత్రుడు శ్రేయోభిలాషులు మధిర లిశివాని జూలరీలి మరియు లిఅంబిక ఏజెన్సీస్లి వ్యాపార సంస్థల అధినేతలు లిమహంకాళి శ్రీనివాస్లి గారు మరియు లిమహంకాళి జనార్దన్లి గారు తండ్రిగారైన లినాటితరం కిరాణాలి వ్యాపారం నిర్వహించి మహంకాళి వీరయ్య గారు మరణానికి చింతిస్తూవారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ కీర్తిశేషులు లిశ్రీ మహంకాళి వీర వెంకయ్య గారి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్నాం.

## ట్రెండ్స్ షాపింగ్ మాల్ ఎదుట సీపీఎం ధర్నా

**రిలయన్స్ ఉత్పత్తులను బై కాడ్ చేయాలని డిమాండ్**




మధిర, డిసెంబర్ 19, ప్రజాపాలన :రిలయన్స్ ఉత్పత్తులను బై కాట్ చేయండి సిపిఎం మధిర పట్టణంలోని ట్రెండ్స్ షాపింగ్ మాల్ ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో మోడీ అంబానీ ఆదోని లు కలిసి రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలను రైతాంగం అర్థం చేసుకుంటుందని పారిశ్రామికవేత్తల కోసం అన్నదాతలను రోడ్డుపాలు చేసే చట్టాలు తీసుకోవటం దుర్మార్గమైన చర్య అని ప్రజలందరూ దీన్ని వ్యతిరేకించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి శీలం నరసింహారావు మండల కార్యదర్శి మందా సైదులు నాయకులు ఓట్ల శంకర్రావు పడకండి మురళి తేలప్రోలు రాధాకృష్ణ వడ్రన్నపు మధు ఆవల శీను ఆవుల గోపి నామాల శ్రీను రాము షేక్ సుకూర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


## గురుకులాల్లో చదువుతో పాటు ఇగ్నైట్ ఫెస్ట్




కొల్చారం 19డిసెంబర్ (ప్రజాపాలన): మండల కేంద్రంలోని వరిగుంతం గ్రామంలో తెలంగాణ గురుకుల విద్యాసంస్థల చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఇగ్నైట్ ఫెస్ట్ కార్యక్రమాన్ని కరోనా నేపథ్యంలో ఈ యొక్క కార్యక్రమం జరగలేదని ఏ ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు బాధపడకూడదని ఉద్దేశంతో మన ఊరిలో ఇగ్నైట్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మెదక్ జిల్లా గిరిజన గురుకుల విద్యా సంస్థల రీజినల్ కోఆర్డినేటర్ ఎమ్మెస్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో నిర్వహించే కార్యక్రమాన్ని కరోనా నేపథ్యంలో ఈ సంవత్సరం మన ఊరిలో ఇగ్నైట్ ఫెస్ట్ ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యూత్ పార్లమెంట్, సైన్స్ ఫెయిర్ మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పోటీలో రాణించిన వారికి ప్రైజ్ మనీ కూడా ఉంటుందని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏ ఆర్ సి సురేష్, కౌడిపల్లి గిరిజన బాలుర పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, మెదక్ గిరిజన మహిళ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, మినీ గురుకులం ప్రిన్సిపల్ సుజాతా రావు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు స్థానిక స ఎంపీపీ మంజుల మంజుల కాశీనాథ్, జడ్పిటిసి మేఘమాల సంతోష్, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్లో బకాయిలు చెల్లించాలని అధికారిపై సర్పంచ్ చిట్టి బాబు



మధిర, డిసెంబర్ 19, ప్రజాపాలన :మధిర మండల కేంద్రంలో శనివారం మండలంలోని సర్పంచ్ లతో అధికారులు జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదా అల్లీపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ బండ్ల చిట్టి బాబు మాట్లాడుతూ.. పంచాయతీలకు వచ్చే నిధులు చాల వరకు పెండింగ్ లో ఉండిపోయాయని అభివృద్ధి చేయమంటే ఎలా చదవడానికి ఇంకేం లేదు పంచాయితీ పెండింగ్ లో ఉన్న నిధులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.

# ఏ చర్మానికి ఏ మాస్క్



షేనియల్స్ ముఖారవిందానికి పనికొస్తాయి. కాని ఏ స్కిన్‌కు ఎలాంటి షేనియల్స్ నప్పుతాయో తెలుసుకోవడం చాలా అవసరం. అప్పుడే ఫలితం కూడా బాగుంటుంది. ఆ విశేషాలు ఇవి...

సాధారణ చర్మం కోసం యాపిల్ మాస్క్

యాపిల్‌ను చిన్న చిన్న ముక్కలుగా కోసుకుని తరువాత గుజ్జు మాదిరిగా చేసుకోవాలి. దీనికి తేనె కలిపి 10 నిమిషాల పాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. ఈ మిశ్రమాన్ని నిదానంగా మసాజ్ చేస్తున్నట్టుగా ముఖంపై అప్లై చేయాలి. అరగంటపాటు తరువాత శుభ్రంగా నీటితో కడుక్కోవాలి. యాపిల్‌లో విటమిన్ ఎ, బి, సి ఉంటాయి. ఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్ లభిస్తుంది. ఇవన్నీ సాధారణ చర్మానికి నిగారింపు వచ్చేలా చేస్తాయి.

మొటిమల చర్మానికి ఆరెంజ్ మాస్క్

ముఖంపై మొటిమలు ఉంటే ఎవ్వరికైనా ఆందోళన ఉంటుంది. మొటిమలు అధికంగా వస్తున్న వారు ఒక ఆరెంజ్, ఒక టీస్పూన్ పుదీనా, కొంచెం లెమన్ జ్యూస్ కలిపి గుజ్జు మాదరిగా చేసుకుని ముఖానికి మాస్క్ మాదిరిగా పెట్టుకోవాలి. అరగంట పాటు అలా వదిలేసి తరువాత చల్లని నీటితో కడుక్కోవాలి. ఆరెంజ్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు, జింక్ మొటిమలను నిరోధించడంలో తోడ్పడతాయి. ఈ సిట్రస్ ఫ్రూట్ జ్యూస్ మూసుకుపోయిన చర్మరంధ్రాలు తెరిచేలా చేస్తుంది. బ్లాక్‌హెడ్స్‌ను తొలగిస్తుంది.

డల్ స్కిన్ కోసం స్ట్రాబెర్రీ మాస్క్

అరకప్పు స్ట్రాబెర్రీల గుజ్జు, పావు కప్పు కార్న్‌స్టార్చ్‌ను పేస్ట్ మాదిరిగా చేసుకుని ముఖానికి పట్టించాలి. అరగంట తరువాత చల్లని నీటితో కడిగేసుకోవాలి. అలసిపోయినట్లుగా ఉన్న చర్మానికి, డల్‌స్కిన్‌కు ఇది బాగా పనిచేస్తుంది. స్ట్రాబెర్రీలో సాలిక్లిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మృతకణాలను తొలగించడంలో సహాయపడుతుంది.

ం స్కిన్ పొడిబారినట్లుగా ఉంటే అప్రికాట్, రామాఫలం తొక్కలు బాగా పనిచేస్తాయి. ఒకవేళ ఆయిల్ స్కిన్ అయినట్లయితే యాపిల్ తొక్కలు పర్‌ఫెక్ట్. గ్రేప్, కుకుంబర్ పీల్స్ ఏస్కిన్ టైప్ వారైనా ఉపయోగించవచ్చు.

## అందమైన పాదాలకు..



ముఖం అందంగా కనిపించడానికి అమ్మాయిలు తెగ తాపత్రయపడుతుంటారు. అందుకోసం వాళు చేయని ప్రయత్నం ఉండదు. తమ వదనం మెరిసిపోవడానికి రకరకాల బ్యూటీ టిప్స్‌ను ముఖం మీద ప్రయోగిస్తుంటారు. కానీ... పాదాల విషయానికొచ్చేసరికే మాత్రం ఎంతో అశ్రద్ధ చూపిస్తుంటారు. నిజానికి పాదాలకు సంబంధించి కూడా రకరకాల సమస్యలను నిత్యం ఎదుర్కొంటుంటాం. అరికాళ్లల్లో చెమట పట్టడం, ఎండవేడికి పాదాలపైనున్న చర్మం నల్లగా తయారవడం, పాదాలకు పగుళ్లు రావడం వంటివి వాటిలో కొన్ని. వీటిని అధిగమించడానికి కొన్ని టిప్స్....

ంమురికి పట్టిన పాదాలను స్నానం చేసే ముందర ప్యూమిక్ స్టోన్‌తో బాగా రుద్ది శుభ్రం చేసుకోవాలి. స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్‌ని పాదాలకు రాసి మసాజ్ చేయాలి. ఇలా రోజు చేస్తే పాదాలు మృదువుగా తయారవుతాయి.

–చాలామందికి వేసవి కాలంలో అరికాళ్లల్లో చెమట పడుతుంటుంది. కొందరైతే సీజన్లతో పనిలేకుండా ఈ సమస్యతో బాధపడుతుంటారు. చెమటపట్టిన ప్రదేశంలో టాల్కమ్‌పౌండర్‌ని చల్లుకోవాలి. అలాగే పాదాల నుంచి వచ్చే దుర్వాసన పోవడానికి అరికాళ్ల కింద టీ బ్యాగులను పెట్టుకోవాలి.

– పాదాలను బాగా కడుక్కున్న తర్వాత గ్లిజరిన్, బొప్పాయి గుజ్జు, తేనె, నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని పాదాలకు రాయాలి. ఇలా వారానికొకసారి చేస్తే పాదాలు ఎంతో మృదువుగా తయారవడమే కాకుండా వాటిపైనున్న చర్మం కూడా బాగా మెరుస్తుంది.

– పాదాలపైనున్న మృత చర్మం పోవడానికి పంచదార అద్దిన నిమ్మకాయముక్కలతో వాటిని బాగా రుద్దుకోవాలి. నిమ్మకాయ వాడడం వల్ల చర్మం మెరవడమే కాదు టానింగ్ కూడా పోతుంది.

– బ్యూటీ క్లినిక్‌లో తరచూ పెడిక్యూర్ చేయించుకోవడం వల్ల పాదాల పగుళ్లు పోయి ఎంతో అందంగా తయారవుతాయి.

## అరటిపండుతో అందంగా

అరటి పండుతో చర్మం మృదువుగా అవుతుందని చాలామందికి తెలుసు. అలాంటి అరటిపండుతో ఎన్ని రకాల ఫేస్‌ప్యాక్‌లు తయారుచేసుకోవచ్చో, అవి ఎలా ఉపయోగపడతాయో తెలుసుకోకపోతే ఎలా...

పొడి చర్మానికి: ఒక అరటిపండు గుజ్జులో మూడు టీస్పూన్ల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడపై మాస్క్‌లా వేసుకోవాలి. అరగంట తరువాత గోరువెచ్చని నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం పొడిబారడం తగ్గుతుంది.

మెరిసే చర్మం కోసం : అరటిపండు గుజ్జులో కొద్దిగా నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకోవాలి. ఇరవైనిమిషాల తరువాత ముఖాన్ని వేడి నీళ్లతో కడుక్కోలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే చర్మం మెరుస్తుంది.

స్క్రబ్: పంచదార కలిపిన అరటిపండు గుజ్జు స్క్రబ్‌లా పనిచేస్తుంది. ఈ మిశ్రమంతో మర్దనా చేసుకుంటే మృత కణాలు తొలగిపోయి చర్మం మృదువుగా అవుతుంది.

యాంటీ ఏజింగ్: అరటిపండు, అవకాడోను గుజ్జుగా చేయాలి. ఈ మిశ్రమంతో ఫేస్‌మాస్క్ వేసుకొని ఇరవై నిమిషాల తరువాత కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే వయసువల్ల చర్మంపై ఏర్పడే ముడతలు, గీతలు తొలగిపోయితాయి.

కళ్లకు: అరటిపండు గుజ్జుని కళ్ల చుట్టూ రాసుకొని పావుగంట తరువాత చల్లని నీళ్లతో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల కంటి చుట్టు ఏర్పడే నల్లటి వలయాలు తగ్గిపోతాయి.



## బొప్పాయితో బ్యూటీ



పండిన బొప్పాయి నుంచి రెండు చిన్నముక్కల్ని కట్ చేసి చూర్ణం చేసుకుని ఒక బౌల్‌లో తీసుకోవాలి. దీనికి కొద్దిగా పాలు, ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకు అప్లై చేయాలి. ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇది మాయిశ్చరైజర్‌లా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఈ ఫేస్‌ప్యాక్ పొడి చర్మాన్ని నిగనిగలాడేలా చేస్తుంది. ఒక బౌల్‌లో రెండు టేబుల్ స్పూన్ల బొప్పాయి చూర్ణం తీసుకుని, అంతే పరిమాణంలో ముల్తాన్ మట్టి కలపాలి. రోజ్ వార్ వేసి బాగా కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి ఆరిపోయాక చల్లని నీటితో శుభ్రం చేయాలి. ఆయిలీ స్కిన్ వారికి ఈ ఫేస్‌ప్యాక్ బాగా నప్పుతుంది. ముఖంపై ఉండే మొటిమలను ఇది అరికడుతుంది. ఒక బౌల్‌లో రెండు టేబుల్ స్పూన్ల బొప్పాయి గుజ్జును తీసుకుని అందులోకి పది చుక్కల నిమ్మరసం కలపాలి. బాగా మిక్స్ చేసి ముఖానికి పట్టించాలి. ఇలా తరచుగా చేయటం వల్ల ముఖంపై ఉండే నల్లటి మచ్చలు తొలగిపోతాయి.

## చల్లచల్లని అందం...



వేసవిలో దాహార్తి తీర్చుకునేందుకు చల్లచల్లటి పానీయాలు సేవించడం సహజం. అంతే సహజంగా చర్మానికి కూడా చల్లటి పదార్థాలను అందించాలి. అలా అందిస్తేనే వేడిగాలులు, సూర్యకిరణాల బారిన పడి చర్మం నిస్సారం కాకుండా ఉంటుంది. ఇందుకు పాటించాల్సిన నియమం ఒకటి ఉంది. అదేంటంటే ఎటువంటి రసాయన ఉత్పత్తులు వాడకుండా సహజ పదార్థాలను వాడాలి. అదెలాగో చదివేయండి...ట్యాన్ తొలగించుకునేందుకు ముఖానికి బ్లీచ్ వేసుకుంటుంటారు. బ్లీచ్ వాడడం ఇష్టంలేని వాళ్లు ఈ ప్యాక్ ట్రై చేయొచ్చు. పెరుగులో శెనగపిండి కలిపి పేస్ట్‌లా చేయాలి. ఇందులో అర చెక్క నిమ్మరసం కూడా కలిపి ప్యాక్ వేసుకోవాలి. సిట్రస్ సహజసిద్ధమైన బ్లీచ్‌లా పనిచేసి ట్యాన్ తొలగిపోవడమే కాకుండా ముఖ చర్మం మెరుస్తుంటుంది. మిగలపండిన బొప్పాయిని మెత్తగా చేసి అందులో కొద్దిగా ఓట్‌మీల్ కలిపితే సహజసిద్ధమైన స్క్రబ్ రెడీ. ఇందులో గుడ్డు తెల్లసొన కూడా కలిపితే వదులుగా ఉన్న చర్మం బిగుతుగా అవుతుంది. ఈ ప్యాక్ వల్ల చర్మం శుభ్రపడి, యవ్వనంగా కనిపి స్తారు. కొన్ని కీరదోసకాయ ముక్కలు, నాలుగు లేదా ఐదు బాదం గింజలు తీసుకుని మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. ఈ గుజ్జులో చల్లటి పాలు కలిపి ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం మృదువుగా తయారవుతుంది. శరీరంలోనుంచి వేడిని కూడా లాగేస్తుంది. పచ్చి బంగాళాదుంప తురుమును మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఇందులో కొద్దిగా ఆరెంజ్ రసం కలపాలి. లేదా ఆరెంజ్ తొక్కలయినా వేసుకోవచ్చు. పొడి చర్మం వాళ్లు ఈ మిశ్రమంలో ఒక స్పూన్ తాజా మీగడ కలుపుకోవాలి. ఈ ప్యాక్‌తో యవ్వనవంతమైన చర్మం సొంతం అవుతుంది. ఎరుపుయాపిల్ లేదా మిగలపండిన టొమాటోల్లో కొద్దిగా తేనె వేసి మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేయాలి. జిడ్డు చర్మం గల వాళ్లు ఈ ప్యాక్ వేసుకుంటే ముఖం తాజాగా ఉంటుంది. ట్యాన్ కూడా తొలగిపోతుంది.

# బ్లాక్‌హెడ్స్ పోగొట్టాలంటే..



తెల్లటి ముఖ చర్మం మీద నల్లని పొక్కులు వస్తూ ఉంటాయి. ముక్కుకు రెండు వైపులా, చుబుకం మీద వచ్చే ఈ నల్ల పొక్కుల్నే 'బ్లాక్ హెడ్స్' అంటారు. వీటిని వదిలించటానికి సులువైన చిట్కాలున్నాయి.

బ్లాక్ హెడ్స్ అంటే?

పూడుకు పోయిన చర్మ రంధ్రాలే బ్లాక్ హెడ్స్. చర్మంపై ఉండే వెంట్రుకల మొదళ్లు మృత చర్మ కణాలు, కెరాటిన్, నూనెలతో పూడుకుపోయినప్పుడు బ్లాక్‌హెడ్స్ తయారవుతాయి. నుదురు, బుగ్గలు, ముక్కు మీద తలెత్తే ఈ బ్లాక్‌హెడ్స్ సమస్య నూనె చర్మం కలిగిన వారిని ఎక్కువగా బాధిస్తూ ఉంటుంది.

కారణాలుజి

బ్లాక్ హెడ్స్ రావడానికి చర్మ రంధ్రాలు పూడుకుపోవడంతోపాటు ఇతర కారణాలు కూడా ఉన్నాయి. అవేంటంటే...

ఒత్తిడి
హార్మోన్లలో మార్పులు
అపరిశుభ్ర చర్మం
కాస్మటిక్స్‌జి
స్మోకింగ్
ఆల్కహాల్
కెఫీన్‌జి

ఆర్గానిక్ రా హనీ

ఒక టీ.స్పూను స్వచ్ఛమైన తేనె ఒక టీస్పూను పాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని పది సెకండ్లపాటు వేడిచేసి చల్లారాక బాగా కలిపి బ్లాక్ హెడ్స్ మీద ఒక లేయర్‌లా అప్లై చేయాలి. తర్వాత పొడి బట్టను ఆ ప్రదేశంలో అంటించి బాగా అతుక్కున్న తర్వాత పీకేయాలి. అప్పుడు బట్టతోపాటు బ్లాక్‌హెడ్స్ కూడా ఊడి వచ్చేస్తాయి. తర్వాత చ్ల నీళ్లతో కడిగేసుకోవాలి.

బేకింగ్ సోడా

గోరువెచ్చని నీళ్లలో బేకింగ్ సోడా కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌తో వృత్తాకారంలో బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రదేశంలో మసాజ్ చేయాలి. ఇలా చేస్తే చర్మ రంధ్రాలు తెరుచుకుని బ్లాక్‌హెడ్స్ బయటకు వచ్చేస్తాయి. తర్వాత నీళ్లతో ముఖం శుభ్రంగా కడుక్కుని మాయిశ్చరైజర్ అప్లై చేయాలి.

తేనె, దాల్చిన చెక్క

దాల్చిన చెక్క, తేనెలను సమపాళ్లలో తీసుకుని పేస్ట్‌లా తయారుచేయాలి. ముఖం మీద అప్లై చేసి శుభ్రమైన బట్టతో కప్పేయాలి. 5 నిమిషాలాగి శుభ్రంగా కడిగేసుకోవాలి.

నిమ్మరసం, బేకింగ్ సోడా

ఒక స్పూను నిమ్మ రసంలో బేకింగ్ సోడా కలిపి పేస్ట్‌లా చేసి బ్లాక్‌హెడ్స్ మీద అప్లై చేయాలి. మునివేళ్లతో సున్నితంగా 3 నిమిషాలపాటు మసాజ్ చేసి నీళ్లతో కడిగేసుకోవాలి.

టమేటాజి

టమేటాల్లో బ్లాక్‌హెడ్స్‌ను పొడిబార్చే యాంటీసెప్టిక్ గుణాలుంటాయి. కాబట్టి రాత్రి పడుకోబోయేముందు టమేటా గుజ్జును ముఖానికి పట్టించాలి. ఉదయాన్నే చల్ల నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా క్రమం తప్పక వారం రోజులపాటు చేస్తే బ్లాక్‌హెడ్స్ తొలగిపోతాయి.

టూత్‌పేస్ట్‌జి

బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రదేశంలో టూత్‌పేస్టను పల్చని లేయర్‌లా అప్లై చేయాలి. 25 నిమిషాలాగి చల్ల నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా రెండు వారాలపాటు చేస్తే బ్లాక్‌హెడ్స్ వదులుతాయి.

ఓట్‌మీల్, పెరుగు

2 స్పూన్ల ఓట్‌మీల్‌కు 3 స్పూన్ల పెరుగు, ఒక టీస్పూను నిమ్మరసం, ఒక టీస్పూను ఆలివ్ ఆయిల్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

గుడ్డు తెల్లసొన, తేనె

రెండు గుడ్ల తెల్ల సొనలకు ఒక టే.స్పూను తేనె కలిపి బాగా గిలక్కొట్టాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి అరగంట ఆగి కడిగేసుకోవాలి. ఇవన్నీ జాగ్రత్తగా చేస్తే తప్పక ప్రయోజనం ఉంటుంది.

# బియ్యం కడిగిన నీటితో..



బియ్యం కడిగిన నీటిని పారబోయడమో.. మొక్కలకు పోయడమో చేస్తుంటాం. మీ ముఖవర్చస్సును మార్చే శక్తి నీటికి ఉంది. రైస్‌వాటర్‌లో ఉండే విటమిన్స్, మినరల్స్ చర్మానికే కాదు కురులకూ అదనపు సౌందర్యాన్ని అందిస్తాయి. మొటిమలపై కూడా బియ్యం కడిగిన నీళ్లు ప్రభావం చూపిస్తాయి. కాటన్ బాల్స్‌తో బియ్యం కడిగిన నీటిని అద్దుకుని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మీ చర్మం తాజాగా, మృదువుగా తయారవుతుంది. చర్మంపై రాషెస్ ఉన్న చోట ఈ నీటితో కడగడం వల్ల మంచి గుణం కనిపిస్తుంది. పదిహేను నిమిషాల వ్యవధిలో రెండుసార్లు బియ్యం కడిగే నీటితో ముఖాన్ని వాష్ చేసుకుంటే ముఖంపై మరకలు తగ్గుతాయి. అంతేకాదు బియ్యం నీటిలో ఓ నూలు వస్త్రాన్ని ఉంచి.. దానితో ముఖాన్ని రుద్దుకుంటే మీ ముఖం నిగనిగలాడుతుంది. బియ్యం నీటిని కురులకు, కుదుళ్లకు బాగా పట్టించి అరగంట తర్వాత తలస్నానం చేస్తే సిల్కీ హెయిర్ మీ సొంతం అవుతుంది. ఈ నీళ్లకు ఐదు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలిపితే మరింత ఫలితం కనిపిస్తుంది. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే కురులు బలంగా తయారవుతాయి. హెయిర్ కండీషనర్‌గా ఈ నీళ్లు పనిచేస్తాయి. రైస్‌వాటర్‌కు కాసింత ఎసెన్షియల్ ఆయిల్, లావెండర్ ఆయిల్ కలిపి జుట్టుకు అప్లై చేయాలి. పది నిమిషాల తర్వాత చల్లటి నీటితో హెడ్‌బాత్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

# ఆకర్షణీయమైన రూపం సులభంగా సొంతం



టీనేజ్‌లోకి వచ్చిన తరువాత యువతీయువకులు మాట్లాడుకునే విషయాలలో రంగు, రూపం గురించిన అంశాలే ఎక్కువగా ఉంటాయి. ముఖం అందంగా లేదని, ఇంకొంచెం కోలగా ఉంటే బాగుండేదని, రంగు తక్కువగా ఉన్నానని, చర్మం మృదువుగా కాంతివంతంగా లేదని, జుట్టు ఒత్తుగా లేదని బాధపడుతుంటారు. అయితే ఈ సమస్యలన్నీ ప్లాస్టిక్ సర్జరీతో, కాస్మెటిక్ చికిత్సలతో దూరమవుతాయని, 6 నుంచి 12 నెలల్లో నచ్చిన రూపురేఖలు, ఒత్తైన జుట్టు సొంతం చేసుకోవచ్చని అంటున్నారు ప్లాస్టిక్ అండ్ కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ వెంకట్‌తోట.

ముఖకవళికలు మార్చుకోవడానికి ముక్కు సర్జరీ(రైనోప్లాస్టి), దవడసర్జరీలు, పెదవుల సైజు తగ్గించడం, చెంపల మీద దవడకు ఇంప్లాంట్స్ పెట్టడం, గడ్డాన్ని ముందుకు లేక వెనక్కు జరపడం వంటి సర్జరీలు చేయించుకోవాలి. అనుభవజ్ఞులైన ప్లాస్టిక్ సర్జన్ మీ ముఖాన్ని వివిధ కోణాల్లో పరిశీలించి మీకు ఏమి మార్పులు అవసరమో చెబుతారు.

మృదువైన, కాంతివంతమైన చర్మం : పుట్టుకతోనే తెల్లని కాంతివంతమైన మృదువైన చర్మాన్ని కలిగి ఉండటం కొందరికి సహజంగానే వస్తుంది. కానీ చాలా మందికి ఎండ ఎక్కువగా సోకడంతో, మొటిమలతో వచ్చే గుంటల వల్ల ముఖం మీది చర్మం మొద్దుబారి కళా విహీనంగా తయారవుతుంది. ఒక్కోసారి వారు సహజంగా ఉన్న చర్మం రంగుని కూడా కోల్పోతారు. సహజంగా మంచి రంగు కలిగి ఎండ ఎక్కువగా సోకడం వల్ల కానీ, ఏదేని మందుల ప్రభావంతో కానీ, అనారోగ్య కారణాల వల్ల కానీ చర్మం రంగును కోల్పోయిన వారు మెడికల్ కాస్మెటిక్ చికిత్సలతో మంచి రంగును, మృదువైన చర్మాన్ని తిరిగి పొందవచ్చు. గ్లుటథయోన్ వంటి యాంటీఆక్సీడెంట్లు కలిగిన మాత్రలు చర్మపు రంగుని, మృదుత్వాన్ని తిరిగి పొందడానికి ఉపయోగపడతాయి.

సహజంగానే నల్లని రంగు ఉన్న వారు కూడా ఈ చికిత్సలతో 20 నుంచి 30 శాతం వరకు ప్రయోజనం పొందవచ్చు.

మెకానికల్ డెర్మాబ్రాసన్/డైమండ్ డెర్మాబ్రాసన్ : తక్కువ కాలంలో మంచి ఫలితాలను పొందాలనుకునే వారికి ఈ ప్రక్రియ మంచి ఫలితాలను ఇస్తుంది. నిపుణులైన ప్లాస్టిక్ సర్జన్లు ఈ ఆపరేషన్ చేస్తారు. పూర్తి మత్తు, కానీ ముఖం వరకు మత్తు ఇచ్చి కానీ ఈ చికిత్స చేస్తారు. ముఖం మీద చర్మాన్ని సున్నితమైన పరికరాలతో ఒక పలుచని పొరను తీసివేయడం ద్వారా మృదువుగా చేస్తారు. ఒక వారం రోజులు ముఖానికి బ్యాండేజ్ వేసుకోవాల్సి ఉంటుంది. రెండు నెలల వరకు ఎండ తగలకుండా చూసుకోవాలి. ఈ సర్జరీ ద్వారా చర్మపు పూర్వపు రంగును ఒక్క సిట్టింగ్‌లోనే పొందవచ్చు. మొటిమల ద్వారా ఏర్పడిన గుంతలకు, మచ్చలకు ఈ సర్జరీ మంచి పరిష్కారాన్ని చూపుతుంది. మంగు మచ్చలకు ఈ సర్జరీ మంచి పరిష్కారాన్ని చూపుతుంది. ఒక్కసిట్టింగ్‌లోనే మచ్చలన్నీ కనిపించకుండా పోతాయి.

కెమికల్‌పీల్స్ : వాస్తవానికి కెమికల్ పీల్స్‌లో వాడే కెమికల్స్ మొక్కల నుంచి, పాల నుంచి, చెరకు రసం నుంచి తీస్తారు. ఇవి ఆర్గానిక్ యాసిడ్స్. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఇవి చాలా సురక్షితమైనవి. మూడు నుంచి ఆరు నెలల సమయంలో ఈ చికిత్స ద్వారా మంచి చర్మపు రంగును పొందవచ్చు. చర్మాన్ని కాంతివంతంగా మృదువుగా మార్చుకోవచ్చు.

చర్మం శరీరంలోని అతి పెద్ద ఆర్గాన్. శరీరంలోని అన్ని అవయవాల కంటే ఎక్కువగా వాతావరణంలోని మార్పులకు, దుమ్ము, ధూళికి, చల్లని, వేడి గాలులకు లోనవుతుంది. చర్మంపై పొరలు వాతావరణంలోని మార్పులకు స్పందిస్తాయి. కనుక మంచి రంగు ఉన్న వారు కూడా వేడి వాతావరణానికి సూర్యరశ్మికి లోనయినపుడు నల్లగా మారతారు. కనుక చర్మానికి తీసుకునే చికిత్సలు జాగ్రత్తలు రెగ్యులర్‌గా తీసుకోవాల్సి వస్తుంది. ఉదాహరణకు కెమికల్‌పీల్స్ ప్రతి రెండు నెలలకొకసారి తీసుకోవాలి. ముఖానికి విటమిన్ సీరమ్స్ వాడుతూ ఉండాలి. కోజిక్ యాసిడ్, అర్బుటిన్ వంటి మెలనిన్ పిగ్మెంట్‌ని తగ్గించే క్రీములు రెగ్యులర్‌గా వాడాలి. బయటకు వెళ్లే ముందు ఎస్‌పీఎఫ్ 50 కన్నా ఎక్కువగా ఉండే సన్‌స్క్రీన్‌లు వాడాలి. రెగ్యులర్‌గా యాంటీ ఆక్సిడెంట్‌లు ఉండే ఆకుకూరలు, పళ్లు తినాలి.

చర్మానికి పోలిష్ : అతి కొద్ది సమయంలో చర్మం మృదువుగా మెరుస్తూ రావడానికి ఈ చికిత్స ఎంతో ఉపయోగపడుతుంది. మొదట వారానికి ఒకసారి నాలుగు వారాలు తీసుకోవాలి. తరువాత నెలకోసారి చేయించుకుంటే ఫలితాలు ఎప్పటికీ ఉంటాయి.

జుట్టు రాలిపోవడం : జుట్టు రాలిపోవడం, బట్టతల రావడం వంటి సమస్యలకు కాస్మెటిక్ చికిత్సలు శాశ్వత పరిష్కారాన్ని అందిస్తాయి.

చక్కని శరీరాకృతి : లైపోసక్షన్ లేక లైపోస్కల్ప్చర్ సర్జరీ ద్వారా సన్నని నడుమును, తొడభాగాలను, తీరైన పొట్టను పొందవచ్చు. చర్మం కింద అధికంగా చేరిన కొవ్వును తీసివేసి శిల్పంలాంటి ఆకృతిని తీసుకురావచ్చు.

బ్రెస్ట్ ఇంప్లాంట్స్: అగ్‌మెంటేషన్ మమ్మోప్లాస్టి ద్వారా ఛాతీ పెరగని స్త్రీలు అద్భుతమైన ఫలితాలు పొందవచ్చు. ఒక్కసిట్టింగ్‌లోనే కావలసిన సైజును పొందవచ్చు.

పురుషుల్లో ఛాతీ పెరిగితే...: పురుషుల్లో అతిగా పెరిగిన ఛాతీని తగ్గించడానికి ప్లాస్టిక్ సర్జరీ బాగా ఉపయోగపడుతుంది. కొందరు పురుషుల్లో స్త్రీలలో మాదిరిగా రొమ్ములు పెరుగుతాయి. వారు ఈ సర్జరీలతో పరిష్కారం పొందవచ్చు.

ముఖంలో చేయించుకోదగిన మార్పులు

ముక్కు సర్జరీ : ముక్కు సంబంధించిన మార్పులు 17 లేక 18 ఏళ్లు పైబడిన తరువాత ఎప్పుడైనా చేయించుకోవచ్చు.

చెవి: కొంతమందిలో పుట్టుకతో చెవిలేకపోవడం, చెవి సరైన ఆకారం లేకపోవడం జరుగుతుంది.

చెవికి సంబంధించిన ఏ సర్జరీయైనా 8 ఏళ్లు దాటినా తరువాత చేయించుకోవచ్చు.

పెదవులు : పెదవులు లావుగా ఉన్నట్లయితే ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నాజుగ్గా చేయించుకోవచ్చు. నల్లగా ఉంటే కాంతివంతంగా మార్చుకోవచ్చు.

దవడ, గడ్డం : దవడ, గడ్డాన్ని కావలసిన విధంగా ముందుకు, వెనక్కి జరుపుకోవచ్చు. ఈ సర్జరీని జీనోప్లాస్టి అంటారు. ఈ సర్జరీలతో ముఖకవళికలు చాలా వరకు మారుతాయి. ఆకర్షణీయమైన రూపం సొంతమవుతుంది.




# వెబ్ సిరీస్ తోనూ షేకాడిస్తున్న రౌడీ బేబీ




నెట్ ఫ్లిక్స్ ఒరిజినల్ 'పావై కధైగల్ – స్టోరీస్ ఆఫ్ సిన్ పాజిటివ్ సమీక్షలను అందుకుంది. ట్యాలెంటెడ్ వేట్రిమారన్ దర్శకత్వం వహించిన నాలుగు చిన్న కథలలో ఒకటైన సాయి పల్లవి నటనపైనా ప్రశంసల జల్లు కురుస్తోంది. రౌడీ బేబీ డిజిటల్ వరల్డ్ ని షేక్ చేసే నటనతో అలరించిందనేది క్రిటిక్స్ కితాబు. కులాంతర వివాహం చేసుకుని తల్లిదండ్రుల నుండి విడిపోయే అమ్మాయిగా.. గర్భవతిగా ఛాలెంజింగ్ పాత్రలో సాయి పల్లవి నటన ఆద్యంతం రక్తి కట్టించింది. ఆమె తన పాత్రలో చాలా సహజంగా ఒదిగిపోయి నటించింది. తన బాడీ లాంగ్వేజ్ ప్రతి బిట్ నిజమైన గర్భిణీ స్త్రీని తలపించిందన్న ప్రశంసలు కురుస్తున్నాయి. పరువు హత్య చుట్టూ తిరిగే కథతో చాలా కష్టతరమైన పాత్రలతో ఈ వెబ్ సిరీస్ తెరకెక్కగా.. ఇందులో సహజ సిద్ధమైన నటనతో సాయిపల్లవి కట్టిపడేసింది. మరోసారి తనని తాను మంచి నటిగా ఆవిష్కరించుకునే అరుదైన అవకాశాన్ని సాయిపల్లవి సద్వినియోగం చేసుకుందని క్రిటిక్స్ కితాబిచ్చేస్తున్నారు. చిన్న పాత్ర అయినా నటిగా తన పరిధిని చూపించింది. ఫిదాలో భానుమతిగా .. ఆ తర్వాత ధనుష్ సరసన రౌడీ బేబీగా అలరించిన సాయి పల్లవికి మరో మంచి పేరు తెచ్చే ఆఫర్ దక్కిందని విశ్లేషిస్తున్నారు.

## 'గృహం' దర్శకుడితో రానా త్రిభాషా చిత్రం ఎప్పుడంటే..?



మణిరత్నం వద్ద దర్శకత్వ శాఖలో పనిచేసిన మిలింద్ రౌ 'కాదల్ 2 కళ్యాణం' అనే తమిళ్ సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. ఆ తర్వాత సిద్దార్థ్ హీరోగా తెలుగు తమిళ హిందీ భాషల్లో 'గృహం' అనే హారర్ థ్రిల్లర్ సినిమా తీసి సూపర్ హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రధాన పాత్రలో 'నెట్రికన్' అనే మిస్టరీ థ్రిల్లర్ ని డైరెక్ట్ చేశాడు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని తర్వాత మిలింద్ టాలీవుడ్ హ్యాండ్సమ్ హంక్ దగ్గుబాటి రానాతో ఓ త్రిభాషా చిత్రాన్ని తెరకెక్కిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఓ వైవిధ్యమైన సినిమా చేయడానికి స్టోరీ రెడీ చేసుకున్న మిలింద్ కి రానా నుంచి గ్రీన్ సిగ్నల్ కూడా వచ్చిందని టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ సమర్పణలో విశ్వశాంతి పిక్చర్స్ బ్యానర్ పై ఆచంట గోపీనాథ్ నిర్మించనున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రథమార్థంలో సెట్స్ పైకి వెళ్లనుందని సమాచారం.కాగా 'బాహుబలి' సినిమాతో దేశవ్యాప్తంగా క్రేజ్ తెచ్చుకున్న రానా.. తెలుగుతో పాటు ఇతర భాషల్లో కూడా సినిమాలు చేస్తూ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. రానా నటించిన త్రిభాషా చిత్రం 'అరణ్య' విడుదలకు సిద్ధంగా ఉంది. నేషనల్ అవార్డ్ గ్రహీత ప్రభు సాల్మన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 2021 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అలానే 'నీదీ నాదీ ఒకే కథ' ఫేమ్ వేణు ఊడుగుల దర్శకత్వంలో 'విరాటపర్వం' అనే సోషల్ డ్రామాలో నటిస్తున్నాడు రానా. 1990ల నాటి నక్సలైట్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రానా కామ్రేడ్ రవన్న పాత్రలో కనిపించనున్నాడు. డి.సురేష్ బాబు సమర్పణలో ఎస్.ఎల్.వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. అంతేకాక గుణశేఖర్ దర్శకత్వంలో 'హిరణ్యకశ్యప' అనే భారీ ప్రాజెక్ట్ కూడా రానా లైనప్ లో ఉంది.



## సామ్ జామ్.. బిగ్ బాస్ 4 హీరో జాక్ పాట్


అక్కినేని కోడలు సమంత వరుసగా సెలబ్రిటీ ఇంటర్వ్యూలతో సామ్ జామ్ కార్యక్రమాన్ని పెద్ద సక్సెస్ చేస్తున్నారు. ఆహా- తెలుగు ఓటీటీలో వరుస ఇంటర్వ్యూల హంగామా గురించి తెలిసినదే.ఇక ఇదే వేదికపై ప్రస్తుతం స్టార్ మాలో టెలీకాస్ట్ అవుతున్న బిగ్ బాస్ 4 ఇంటి సభ్యుడు అభిజీత్ కి జాక్ పాట్ తగిలిందని తెలిసింది. అతడు ఇంటి నుంచి బయటికి రాగానే సామ్ జామ్ వేదకపై సందడి చేస్తాడట. ఇక ఈ ఇంటర్వ్యూలో అభిజీత్ గుట్టు మట్లు మొత్తం లీకైపోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. బిగ్ బాస్ లోటుపాట్లు.. ఆ ఇంట్లో జరిగే చాలా విషయాల్ని ఇలాంటి వేదికలపై సూటిగా చెప్పేయొచ్చు. బిగ్ బాస్ తో పెరిగిన ఇమేజ్ కి అనుగుణంగా సినిమాలకు అతడు సంతకాలు చేసే వీలుంటుంది.ఇక బిగ్ బాస్ స్టార్లంతా వరుసగా యూట్యూబ్ చానెళ్లు.. టీవీ చానెళ్ల ఇంటర్వ్యూలలో సందడి చేసేస్తుంటారు ప్రతిసారీ. ఈసారి ఫైనల్ కంటెస్టెంట్స్ లో విజేత ఎవరో తేలాల్సి ఉంది ఇంకా. అభిజీత్ రేస్ లో ఉన్నారు కాబట్టి ఇప్పటికే సామ్ జామ్ నుంచి ఇన్విటేషన్ అందిందట. నాతో ఎంజాయ్ మెంట్ మామూలుగా ఉండదంటూ హోస్ట్ సమంత అతడి గుట్టంతా రట్టు చేస్తుందన్నమాట. ఫన్ తో పాటు సీక్రెట్స్ ని బయటపెట్టడంతోనే ఈ కార్యక్రమం సక్సెసవుతోంది.

# చిరు మూవీ కోసం ఆఫర్ వచ్చింది:విజయశాంతి



టాలీవుడ్ 1980 90 ప్రేక్షకులకు చిరంజీవి విజయశాంతిల జోడీ అంటే అమితమైన అభిమానం ఉండేది. వీరిద్దరి కాంబోలో వచ్చిన ఎక్కువ శాతం సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సొంతం చేసుకున్నాయి. రికార్డు స్థాయి విజయాలను అందుకున్న జంటగా కూడా వీరిద్దరు నిలిచారు. కొన్ని కారణాల వల్ల వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని అన్నారు. దాంతో వీరు కలిసి నటించలేదు. 2006 సంవత్సరంలో విజయశాంతి నాయుడమ్మ సినిమా తర్వాత మళ్లీ సినిమాల్లో నటించలేదు. సుదీర్ఘ విరామం తర్వాత ఆమె సరిలేరు నీకెవ్వరు సినిమాలో నటించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో విజయశాంతి మరిన్ని సినిమాలు చేయాలని మేకర్స్ కోరారు. చిరంజీవి మూవీలో ఈమెకు ఆఫర్ వచ్చిందనే వార్తలు కూడా వచ్చాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో విజయశాంతి ఆ విషయమై స్పందించింది. సరిలేరు నీకెవ్వరు సినిమా తర్వాత చాలా మంది నన్ను సినిమా ఆఫర్లతో సంప్రదించారు. కాని నేను ఆసక్తి చూపించలేదు. చిరంజీవి సినిమాలో నటించాల్సిందిగా కూడా కొందరు సంప్రదించారు. ఆయన సినిమాలో కీలక పాత్ర ఉందంటూ నన్ను అడిగారు కాని నేను రాజకీయాలతో బిజీగా ఉన్న కారణంగా ఆయనతో నటించలేను అని చెప్పాను. సినిమాల్లో మళ్లీ నటించక పోవచ్చు అంటూ క్లారిటీ ఇచ్చింది. అభిమానులు మిమ్ములను వెండి తెరపై ఇంకా చూడాలనుకుంటున్నారు అంటూ ప్రశ్నించిన సమయంలో నేను రాజకీయాలతో ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నాను. సినిమాల వల్ల దానికి ఇబ్బంది ఎదురవుతుందని రాములమ్మ విజయశాంతి అంది.

# 'కేజీఎఫ్' లవర్స్ కు 21న గుడ్ న్యూస్




విడుదలైన అన్ని భాషల్లోనూ సంచలన విజయం నమోదు చేసింది 'కేజీఎఫ్ 1'. రెండేళ్ల క్రితం విడుదలైన ఈ చిత్రం రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆతృతతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం 'కేజీఎఫ్ 2' షూట్ కొన్ని రోజులుగా హైదరాబాద్ పరిసరాల్లో వేసిన ప్రత్యేక బంగారు గనుల సెట్లో జరుగుతోంది. కాగా.. ఈ చిత్రానికి సంబంధించిన గుడ్ న్యూస్ వెల్లడించబోతున్నట్టు దర్శకుడు ప్రకటించారు.కన్నడ నటుడు యశ్ శ్రీనిధి శెట్టి హీరో హీరోయిన్గా నటిస్తున్న ఈ మూవీకి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. దేశమంతా కేజీఎఫ్–2 ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్న తరుణంలో.. ఈ చిత్రానికి సంబంధించిన లేటెస్ట్ అప్డేట్ ఇచ్చిన దర్శకుడు ప్రశాంత్. అయితే.. ఇందులోనూ సస్పెన్స్ క్రియేట్ చేశాడు. "ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులందరికీ ధన్యవాదాలు. మీరంతా ఈ మూవీ కోసం ఎంతో ఓపికతో ఉన్నారు. మీ అందరికీ డిసెంబర్ 21 ఉదయం 10.08 గంటలకు మా చిత్ర యూనిట్ ఓ సర్ ప్రైజ్ ట్రీట్ ఇవ్వబోతోంది." అని ప్రకటించాడు.కేజీఎఫ్–2 చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారనే ప్రచారం గతంలో జరిగింది. అయితే.. బిగ్ స్క్రీన్లోనే కేజీఎఫ్–2 విడుదలవుతుందని ఓటీటీలో రిలీజ్ చేస్తామంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని చిత్ర హీరో యశ్ తేల్చి చెప్పారు. ఇప్పుడు దర్శకుడు ఇస్తామంటున్న ట్రీట్.. రిలీజ్ డేటే కావొచ్చనే చర్చ మూవీ ఫ్యాన్స్ లో జరుగుతోంది.


## ఇటు ప్రభాస్.. అటు సల్మాన్.. టాప్ స్టార్స్ తో బుట్టబొమ్మ రొమాన్స్



స్టార్ హీరోయిన్ గా అన్ని ఇండస్ట్రీల్లోనూ దూసుకుపోతోంది పూజా హెగ్డే. ఈ బుట్ట బొమ్మ గ్లామర్ కు ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. అందం.. అభినయంతో అభిమానులను అలరిస్తుండడంతో మూవీ మేకర్స్ సైతం పూజాకే ప్రయారిటీ ఇస్తున్నారు.ప్రస్తుతం పూజా హెగ్డే కిట్ లో ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ప్రభాస్ 'రాధే శ్యామ్'లో నటిస్తున్న ఈ బ్యూటీ.. అఖిల్స్ 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'లోనూ ఆడిపాడుతోంది. ఇవే కాకుండా.. బాలీవుడ్ స్క్రీన్ పైనా తళుక్కున మెరవనుంది. రణవీర్ సింగ్ రోహిత్ శెట్టితో కలిసి 'క్రికస్' మూవీలోనూ నటిస్తోంది ఈ చిన్నది.మరోవైపు సల్మాన్ ఖాన్ కొత్త చిత్రం 'కబీ ఈద్ కబీ దివాళి'లోనూ నటిస్తోంది పూజా. ఈ చిత్రంలో ప్రాధాన్యం ఉన్న మహిళా పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడో పూర్తి కావాల్సినప్పటికీ.. కరోనా కారణంగా ఆలస్యమైంది. తాజా సమాచారం ప్రకారం.. వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి సల్మాన్ తో కలిసి సెట్స్లో పాల్గొనబోతోంది ఈ బ్యూటీ. కాగా.. ఈ చిత్రం తమిళ స్టార్ అజిత్ 'వీరం' రీమేక్ అని సమాచారం.

# 'ఆర్.ఆర్.ఆర్' బడ్జెట్ లో వాటి కోసమే ఎక్కువ ఖర్చు చేస్తున్నారట..!

దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ మల్టీస్టారర్ "ఆర్.ఆర్.ఆర్". యంగ్ టైగర్ ఎన్టీఆర్ – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో చరణ్ 'మన్నెం దొర అల్లూరి సీతారామరాజు'గా.. తారక్ 'కొమరం భీమ్' పాత్రలో నటిస్తున్నారు. కరోనా కారణంగా షూటింగ్ లేట్ అవడంతో ముందుగా చెప్పినట్లు వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయలేకపోతున్నారు. కోవిడ్ నేపథ్యంలో తిరిగి షూటింగ్ ప్రారంభించిన రాజమౌళి శరవేగంగా చిత్రీకరణ జరుపుతున్నాడు. సిల్వర్ స్క్రీన్ పై విజువల్ వండర్స్ క్రియేట్ చేసే జక్కన్న.. 'ఆర్.ఆర్.ఆర్' ని కూడా అదే స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు. రాజమౌళి సినిమా అంటే గ్రాఫిక్స్ వర్క్ కి ఎంతటి ప్రాధాన్యత ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 'యమదొంగ' 'మగధీర' 'ఈగ' 'బాహుబలి' సినిమాలలో అబ్బురపరిచే విజువల్స్ అందించారు. ఇప్పుడు 'ఆర్.ఆర్.ఆర్' లో కూడా వీఎఫ్ఎక్స్ వర్క్ కి అధిక సమయం కేటాయించనున్నారని తెలుస్తోంది.'ఆర్.ఆర్.ఆర్' గ్రాఫిక్ వర్క్స్ కోసం పలు విదేశీ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. 'బాహుబలి' సినిమాని మించేలా విజువల్స్ ఉండేలా రాజమౌళి జాగ్రత్తలు తీసుకుంటున్నారట. వీఎఫ్ఎక్స్ కోసమే స్పెషల్ బడ్జెట్ కేటాయించారట. 'ఆర్.ఆర్.ఆర్' షూటింగ్ పార్ట్ కంటే వాటికే ఎక్కువ ఖర్చు చేస్తున్నారట. ఇప్పటికే విడుదలైన టీజర్స్ లో శాంపిల్ విజువల్స్ చూపించాడు జక్కన్న. సినిమా మొత్తం విజువల్ ట్రీట్ లా ఉండేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీని కారణంగానే సినిమా బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అవుతుందని టాక్. కాగా ఈ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ లో అలియా భట్ – ఒలీవియా మోరిస్ లు హీరోయిన్లుగా నటిస్తుండగా.. అజయ్ దేవగన్ – శ్రియా – సముద్రఖని వంటి స్టార్స్ ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. దీనికి ఎమ్.ఎమ్.కీరవాణి సంగీతం సమకూరుస్తుండగా.. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఆర్.ఆర్.ఆర్' సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989